


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL   ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి   గురువారం 21-07-2022   సంపుటి: 03   సంచిక: 293   పేజీలు: 4   వెల: రూ 3-00


# రామాయపట్నం పోర్టుతో ఏపీకి ఎంతో మేలు..

### సహకరించిన వాళ్లకు కృతజ్ఞతలు



నెల్లూరు/ప్రకాశం: రామాయపట్నం పోర్టుతో రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. బుధవారం పోర్టు పూజా కార్యక్రమం, శంకుస్థాపనల సందర్భంగా నిర్వాసితులను ఉద్దేశించి ప్రసంగించారు ఆయన. రామాయపట్నం పోర్టు రావడం వల్ల ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుంది. ఎంతో మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. రవాణా ఖర్చుకూడా గణనీయంగా తగ్గుతుంది. పోర్టు వల్ల రవాణా ఖర్చు కూడా తగ్గుతుంది. ప్రత్యక్షంగా వేల మందికి.. పరోక్షంగా లక్షల మందికి ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు.పోర్టు రావడానికి సహకరించిన గ్రామాలకు, లోన్లు ఇచ్చిన బ్యాంకులకు వేదిక నుంచి కృతజ్ఞతలు తెలియజేశారు సీఎం జగన్. పోర్టులో 75 శాతం స్థానికులే ఉద్యోగాలని మరోమారు వేదిక నుంచి స్పష్టం చేసిన సీఎం జగన్.. ఆ చట్టం తెచ్చిన ప్రభుత్వం తమదేనని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆరు పోర్టులు కాకుండా మరో నాలుగు పోర్టులు తేబోతున్నామని, తొమ్మిది ఫిషింగ్ హార్బర్లు, నాలుగు పోర్టుల పనులు వేగవంతం చేశామని అన్నారు. త్వరలోనే మిగతా వాటికి భూమి పూజ చేస్తామని సీఎం జగన్ వెల్లడించారు. ఐదు సంవత్సరాలు ఏం చేయకుండా.. సరిగ్గా ఎన్నికల ముందు వచ్చి టెంకాయ కొట్టి శంకుస్థాపన అని చంద్రబాబు ప్రకటించుకున్నారు. ఇదెంత అన్యాయమని ప్రశ్నించారు సీఎం జగన్. ఎలాంటి అనుమతులు లేకుండానే గత ప్రభుత్వం పోర్టుకు శంకుస్థాపన పేరిట ప్రజలను మభ్యపెట్టింది. భూ సేకరణ, డీపీఆర్ లేకుండానే శంకుస్థాపన హడావిడి చేసిందని, కానీ, తమ ప్రభుత్వం అన్ని క్లియరెన్స్‌లతో పక్కాగా ముందుకు సాగుతోందని.. ప్రజలు ఇది గమనించాలని సీఎం జగన్ కోరారు.

## శ్రీలంక దిశగా ఆంధ్రప్రదేశ్ : పీఏసీ చైర్మన్

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో కూరుకుపోనుందని, రాష్ట్రం శ్రీలంక దిశగా సాగుతోందని ఏపీ పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్ తెలిపారు. శ్రీలంక కంటే 4 రెట్లు అధికంగా ఏపీ అప్పులు చేసిందని దుయ్యబట్టారు. ఆర్బీఐ నివేదిక ఆధారంగానే



కేంద్రం ప్రజెంటేషన్ ఇచ్చిందని, ఇందులో రాజకీయం లేదని స్పష్టం చేశారు. ఆర్బీఐ వెల్లడించిన నివేదికలో రాష్ట్రం అవలంభిస్తున్న 10 అంశాలపై ఏపీ అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై లోతైన అధ్యయనం జరిపి తీరాలని సూచించారు. అంతా సక్రమమమని భావిస్తే ప్రత్యేక ఆడిట్‌కు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. చేస్తున్న అప్పులకు వైసీపీ ప్రభుత్వం ఎందుకు లెక్కలు చూపించడం లేదని తెలిపారు. పీఏసీ చైర్మన్‌గా అడిగిన వాటికి వివరాలు చెప్పడం లేదని మండిపడ్డారు. వ్యవస్థలను సక్రమంగా నడిపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని పేర్కొన్నారు.

# మూడరోజూ దద్దరిల్లిన సభలు


### జీఎస్టీ, ఆర్థిక ద్రవ్యోల్బణంపై చర్చకు పట్టు
### ఉభయసభలు మధ్యాహ్నానికి సభలు వాయిదా
### పార్లమెంటు గాంధీ విగ్రహం ముందు విపక్షాల ధర్నా



న్యూఢిల్లీ,జూలై20 పార్లమెంట్ వర్షాకాల సమావే శాలు వాడీవేడీగా సాగుతున్నా యి. తొలి రోజు నుంచే ఆందోళనలు మిన్నంటుతు న్నాయి. మూడో రోజూ జీఎస్టీ రేట్ల పెంపుపై పార్లమెంట్ ఆవరణలో విపక్ష పార్టీలు ఆందోళనలు చేపట్టాయి. దీంతో ఉ భయసభలు 2గంట లకు వాయిదా పడ్డాయి. వరుసగా మూడోరోజు బుధవా రం కూడా పార్లమెంట్‌లో విపక్షాల నిరసనలు కొనసాగా యి. ధరల పెరుగుదలను నిరసిస్తూ సభ్యులు సభలో ఆందోళనకు దిగారు. పార్లమెంట్ బయట సైతం నిరసనలు కొనసాగించారు. ఈ క్రమంలో రాజ్యసభ మధ్యాహ్నం 2గంటలకు వాయిదా పడింది. లోక్‌సభలోనూ నిరసనలు హోరెత్తడం వల్ల.. సభను మధ్యాహ్నం 2గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. సభను వాయిదా వేసే ముందు.. ఎంపీల తీరుపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ నిర్వహించేది చర్చల కోసమేకానీ, నినాదాల కోసం కాదని హితవు పలికారు. ప్రజలు సభల నుంచి చర్చలు ఆశిస్తున్నారన్నారు. సభ్యులు గొడవ చేస్తూ సభ పరువు తీస్తున్నారు. రచ్చ చేస్తున్న సభ్యుల తీరు పార్లమెంటరీ సంప్రదాయాలకు భంగం కలిగిస్తోంది. అంశాల వారీ చర్చల కోసం నిబంధనల ప్రకారం సమయం కేటాయించడానికి సిద్ధంగా ఉన్నాం. జీరో అవర్‌లో ఏదైనా అంశాన్ని లేవనెత్తడానికి అనుమతి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా. సభలో ఆందోళన చేయడానికి, అలజడి సృష్టించడాన్ని అనుమతించను. సభ్యులు సీటులోకి వెళ్తే మాట్లాడే అవకాశం ఇస్తా అని స్పీకర్ ఓం బిర్లా పేర్కొన్నారు. అయితే, సభ్యులు తమ ఆందోళనపై వెనక్కి తగ్గలేదు. దీంతో సభ వాయిదా వేయక తప్పలేదు.మరోవైపు, పార్లమెంట్ ఆవరణలో విపక్ష పార్టీల ఎంపీలు ఆందోళనకు దిగారు. ధరల పెరుగుదలపై నిరసన వ్యక్తం చేశారు. గాంధీ విగ్రహం ముందు బ్యానర్లు ప్రదర్శిస్తూ బైఠాయించారు. కేంద్రానికి వ్యతిరేకంగా టీఆర్ఎస్ ఎంపీలు కూడా మరోసారి గళమెత్తారు. పాలు, పాల అనుబంధ ఉత్పత్తులపైన కేంద్ర ప్రభుత్వ జీఎస్టీ పన్నుపోటుకు వ్యతిరేకంగా.. పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద టీఆర్ఎస్ ఎంపీలు ఆందోళన నిర్వహించారు. టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకులు కే కేశవరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో.. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పాలు, పాల ఉ త్పత్తులు, ఇతర ఆహార పదార్థాలను ప్రదర్శిస్తూ నిరసనలో పాల్గొన్నారు. గ్యాస్ ధరల పెంపుపై ప్లకార్డులు ప్రదర్శించి తమ నిరసనను వ్యక్తం చేశారు.

## తిరుపతి టౌన్ బ్యాంక్‌కు రీపోలింగ్ నిర్వహించాలి : చంద్రబాబు

అమరావతి : తిరుపతి సహకార టౌన్ బ్యాంక్‌కు రీ పోలింగ్ నిర్వహించాలని టీడీపీ అధినేత చంద్రబాబు తిరుపతి జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. ఇవాళ జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు. నకిలీ ఐడీకార్డులతో అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. అక్రమాలకు పాల్పడ్డ వైసీపీ నాయకులను ప్రశ్నించిన టీడీపీ వారిని పోలీసులు అరెస్టు చేయడం దారుణమని అన్నారు.వెంటనే ఎన్నికల్లో అక్రమాలను నివారించాలని వెల్లడించారు. ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనకుండా పోలీసులు నిర్బంధిస్తున్నారని ఆరోపించారు. మరోవైపు ఎన్నికల్లో అక్రమాలపై ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. అనధికారిక నిర్బంధం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని వారు వివరించారు. పోటీలో ఉన్న వారికీ ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు.నిర్బంధం చేందుకు కారణం చెప్పలేదని, నోటీసులూ ఇవ్వలేదని తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకుని పౌరహక్కులను రక్షించాలని సీజేను కోరారు.



# పోర్టు మా కల.. జగనన్నకు కృతజ్ఞతలు: నిర్వాసితులు



నెల్లూరు: ప్రగతి తీరంగా రామాయపట్నం పోర్టును తీర్చిదిద్దుతుండడంపై నెల్లూరు, ప్రకాశం వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భూమి పూజ, శంకుస్థాపన పనుల ప్రారంభంతో తమ కల నెరవేరనుందని చెప్తున్నారు. ఈ సందర్భంగా.. నిర్వాసితులు సైతం ఉద్యోగాల కల్పన, ప్రాంతం బాగుపడుతుండడంపై సంతోషం వ్యక్తం చేశారు.పోర్టు అనేది మా కలగా ఉండేది. ఎన్నో రోజుల నుంచి చెప్తా ఉన్నారు. కానీ, మీ ప్రభుత్వంలో అది నిజం కావడం సంతోషంగా ఉందన్నా. 70 శాతం ఉద్యోగాల కల్పన హామీపై సంతోషం అన్నా. ఎకరం భూమిని ఇచ్చాం. ప్రభుత్వం ఇచ్చిన పరిహారంతో సంతోషంగా ఉన్నాం. మత్స్యకార భరోసా, వడ్డీలేని రుణాలు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు. సంక్షేమ పథకాలు అందిస్తున్న మీరే పది కాలాల పాటు సీఎంగా ఉండాలన్నా.. పోర్టు రావడం సంతోషంగా ఉంది. ఈరోజు ఈ ప్రాంతంలో ఒక పండుగ జరుగుతోంది. రామాయపట్నం పోర్టు ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ.. మా కల. మా కలను నెరవేర్చిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు. మత్స్యకారులకు నేరుగా అకౌంట్‌లోకి సంక్షేమ నిధులు వేస్తున్నారు. డీజిల్ విషయంలోనూ సానుకూలంగా స్పందించారు అని ఆవాల జయరాం అనే నిర్వాసితుడు పేర్కొన్నాడు.

## ఏపీ హైకోర్టుకు ఏడుగురు కొత్త జడ్జిలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఏడుగురు కొత్త జడ్జిల నియామకానికి కొలీజియం సిఫారసు చేసింది. ఏడుగురు న్యాయాధికారులకు జడ్జిలుగా పదోన్నతి లభించింది.



సీజేఐ ఎన్వీ రమణ నేతృత్వంలో కొలీజియం సిఫార్సు చేసింది. హైకోర్టు జడ్జిలుగా అడుసుమిల్లి వెంకట రవీంద్రబాబు, వక్కలగడ్డ రాధాకృష్ణ కృపా సాగర్, బండారు శ్యామ్ సుందర్, ఊటూకూరు శ్రీనివాస్, బొప్పన వరాహ లక్ష్మీ నరసింహ చక్రవర్తి, తల్లాప్రగడ మల్లికార్జునరావు, దుప్పల వెంకటరమణలను కొలీజియం సిఫారసు చేసింది.


## శ్రీలంక అధ్యక్షుడిగా ఎన్నికైన
# రణిల్ విక్రమసింఘే



కొలంబో: శ్రీలంక నూతన అధ్యక్షుడిగా రణిల్ విక్రమసింఘే ఎన్నికయ్యారు. ఇవాళ ఆ దేశ పార్లమెంట్‌లో కొత్త అధ్యక్షుడి కోసం ఓటింగ్ జరిగిన విషయం తెలిసిందే. అధ్యక్ష ఎన్నికల్లో రణిల్ మెజారిటీ సాధించారు. మాజీ అధ్యక్షుడు గోటబయ రాజపక్స దేశం విడిచి వెళ్తూ ప్రధాని రణిల్ విక్రమసింఘేను తాత్కాలిక దేశాధ్యక్షుడిగా నియమించిన విషయం తెలిసిందే. అయితే ఇవాళ జరిగిన ఎంపీల ఎన్నికల్లో ఆ దేశ 8వ అధ్యక్షుడిగా ఆయన ఎన్నికయ్యారు. ఎస్ఎల్‌పీపీ ఆయనకు మద్దతు ఇచ్చినట్లు తెలుస్తోంది.ఇటీవలే దేశంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం తలెత్తడంతో ప్రజలు తిరగబడ్డారు. అధ్యక్షుడు గోటబయ రాజపక్స నివాసాన్ని ఆందోళనకారులు చుట్టుముట్టిన విషయం తెలిసిందే. నిత్యావసరాలు, పెట్రోల్-డీజిల్ ధరలను నియంత్రించడంలో గొటబాయ ప్రభుత్వం విఫలమైంది. దీంతో ప్రజలు ఆగ్రహానికి గురై గోటబయను దేశం విడిచి వెళ్లేలా చేశారు. ఇవాళ జరిగిన ఎన్నికల్లో మొత్తం 223 ఓట్లు పోలయ్యాయి. దాంట్లో నాలుగు ఓట్లు చెల్లలేదు. విక్రమసింఘేకు మద్దతుగా 134 మంది ఎంపీలు ఓటేశారు. దుల్లాస్‌కు 82, దిసనాయకేకు మూడు ఓట్లు పోలయ్యాయి. ప్రధానిగా విక్రమసింఘే ఆరుసార్లు పని చేశారు.

## పవన్ కల్యాణ్‌కు వైరల్ ఫీవర్

అమరావతి : జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు వైరల్ ఫీవర్ వచ్చింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పర్యటన అనంతరం పవన్ కల్యాణ్‌తో పాటు ప్రోగ్రాం కమిటీ నాయకులు , సెక్యూరిటీ సిబ్బంది కూడా వైరల్ ఫీవర్ బారిన పడ్డారని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాయకుడు నాదేండ్ల మనోహర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈనెల 24 న జరగాల్సిన జనవాణి వాయిదా వేసి ఈ నెల 31 న రాయలసీమ లేదా ఉత్తరాంధ్రలో తదుపరి జనవాణి ఉంటుందని ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు ఐదు విడతలకు గానూ మూడు విడతల జనవాణిని పూర్తిచేశామని వివరించారు.



## జై భీమ్ భారత్ పార్టీ బహిరంగ సభకు హైకోర్ట్ అనుమతి

అమరావతి: జై భీమ్ భారత్ పార్టీ తలపెట్టిన భాహుజన సంగ్రామం బహిరంగ సభకు హైకోర్ట్ అనుమతినిచ్చింది. ఈనెల 30న ఒంగోలు ఏబిఎమ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో బహిరంగ సభ నిర్వాహించాలని జై భీమ్ భారత్ పార్టీ నిర్ణయించింది. అయితే ప్రభుత్వం అనుమతి ఇవ్వక పోవడంతో ప్రకాశం జిల్లా జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షులు కొరిసపాటి వెంకటరావు హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం అని పిటిషనర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో పేద బడుగు బలహీనర్గాలకు భరోసా కల్పించే సభకు ప్రభుత్వం కుట్రపూరితంగా అనుమతి ఇవ్వడంలేదని పిటిషనర్ ఆరోపించారు. పరిస్థితులను అనుసరించి పోలీసులు కొన్ని షరతులు విధించవచ్చు అని ధర్మాసనం




సూచించింది. హైకోర్టు తీర్పును స్వాగతించిన జడ శ్రవణ్ కుమార్ జై భీమ్ భారత్ పార్టీ భాహుజన సంగ్రామం బహిరంగ సభకు ప్రభుత్వం అనుమతి నిరాకరించినప్పటికీ హైకోర్టు అనుమతి ఇవ్వటాన్ని జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ స్వాగతించారు. దేశంలో ఇంకా ప్రజాస్వామ్యం బ్రతికే ఉందని ఇలాంటి కోర్టు ఉత్తర్వులు వల్లే సామాన్య ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలిపారు. పోలీసులు ఎటువంటి షరతులు విధించినా పూర్తిస్థాయిలో వాటిని నిర్వర్తించి సభ జరుపుతామని శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు.

# సంపాదకీయం

గురువారం 21-07-2022

## వాతావరణ సంక్షోభమేనా

ఉత్తరాదిన భానుడి చండప్రతాపం 50 డిగ్రీల సెంటీగ్రేడ్. అంటే గడచిన 122 ఏళ్ళలో ఎన్నడూ లేనంతగా ఈ మార్చి, ఏప్రిల్‌లలో ఉష్ణోగ్రత. ప్రస్తుతం దేశవ్యాప్తంగా గంటల వ్యవధిలో ఒక్కపెట్టున కురిసిన వర్షంతో తిప్పలు. అస్సామ్ సహా ఈశాన్య రాష్ట్రాల్లో వరదలు, భూపతనాలు. ఎండ, వాన, చలి ? అన్నీ అతిగానే! ఏదైనా అకాలమే!! ఈ శతాబ్దంలో భారత్ ఎదుర్కొంటున్న పెను ముప్పు వాతావరణ సంక్షోభం అని శాస్త్రవేత్తలు మొత్తుకుంటున్నది అందుకే! ప్రపంచ వ్యాప్తం గానూ ప్రధాన సమస్యలు ? వాతావరణ మార్పులు, కాలుష్యమే. ఐక్యరాజ్య సమితి (ఐరాస) తాజా నివేదికలు ఆ మాటే చెబుతున్నాయి. వాతావరణ మార్పునకు ప్రధాన సూచికలైన నాలుగూ గత ఏడాది రికార్డు స్థాయిలో పెరిగాయి. మానవాళి మహా సంక్షోభం దిశగా వెళుతోంద నడానికి ఇదే సాక్ష్యమంటూ ఐరాస ప్రమాద ఘంటిక మోగిస్తోంది. ఉష్ణోగ్రతను పెంచే గ్రీన్‌హౌస్ వాయువుల స్థాయి ప్రపంచమంతటా 2020లోనూ, ఆ వెంటనే 2021లోనూ పెరుగుతూ పోయింది. పారిశ్రామికీకరణ ముందు రోజులతో పోలిస్తే ఇప్పుడు వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ సాంద్రత ఏకంగా 149 శాతం హెచ్చింది. ఇక, సముద్రమట్టం ఏటా సగటున 4.5 మి.మీ. వంతున పెరుగుతోంది. మహా సముద్రాల ఉష్ణోగ్రత, ఆమ్లీకరణ సైతం ఎక్కువవుతూ వస్తోంది. దీని వల్ల పగడాల దిబ్బలలాంటి నీటిలోని జీవావరణ వ్యవస్థలు, ప్రాణికోటి నాశనమవుతాయి. కాలుష్యం సంగతికొస్తే ? వాయు, జల, రసాయన తదితర కారణాలతో ఒక్క 2019లోనే ప్రపంచవ్యాప్తంగా 90 లక్షల మంది మరణించారు. 'లాన్సెట్ ప్లానెటరీ హెల్త్' బుధవారం బయటపెట్టిన ఈ లెక్క ప్రకారం ప్రతి 6 మరణాల్లో ఒకటి కాలుష్య మరణమే. ఈ మొత్తంలో దాదాపు 24 లక్షల చావులు భారత్‌లో సంభవించినవే. ప్రపంచ కాలుష్య మరణాల్లో 66.7 లక్షల ప్రధాన వాటా వాయు కాలుష్యానిది. మన దేశంలోనూ కాలుష్య కోరలకు బలైన 24 లక్షల మందిలో... 16.7 లక్షల మంది పీల్చే గాలే ప్రాణాంతకమైనవారు. ఆ లెక్కన భారత్‌లో వాయు కాలుష్య మరణాల సంఖ్య ప్రపంచంలోని ఏ దేశంలోనూ లేనంత ఎక్కువ. భారత్‌లోనే కాదు... ప్రపంచమంతటా ఉగ్ర ఉష్ణపవనాలు, తుపానులు, అకాల వర్షాలు, కొన్నిచోట్ల అనావృష్టి, సముద్రమట్టాల పెరుగుదల ఊహించని రీతిలో తరచుగా సంభవిస్తున్నాయి. వీటికి కాలుష్యం, పర్యావరణ మార్పులే కారణమన్నది శాస్త్రవేత్తల విశ్లేషణ. దేశంలో ఇవాళ 63.8 కోట్ల జనాభాకు ఆవాసమైన 75 శాతానికి పైగా జిల్లాలు ఈ విపరీత వాతావరణ మార్పులకు కేంద్రాలట. ఇలాంటి వాతావరణ వైపరీత్యాలు 1970 నుంచి 2019 మధ్య 50 ఏళ్ళలో 20 రెట్లకు పైగా పెరిగాయి. భారతీయ మేధావుల బృందమైన 'కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్' (సీఈఈడబ్లు?య) తన అధ్యయనంలో ఈ సంగతి తేల్చింది. ఇది పైకి కనిపించకుండా శ్రామికశక్తినీ, ఆర్థిక వ్యవస్థనూ కూడా దెబ్బతీస్తున్న విషవలయం. ఏ ఏటికాయేడు పెరుగుతున్న వైపరీత్యాలతో ఇటు పట్నాల్లో, అటు పల్లెల్లో ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోంది. జీవనోపాధి పోతోంది. స్వయంకృతాపరాధమైన వాతావరణ వైపరీత్యాలతో భారీ సామాజిక ఆర్థిక మూల్యం చెల్లిం చాల్సి వస్తోంది. పెరుగుతున్న వేడిమి వల్ల వ్యావసాయిక ఉత్పత్తి క్షీణిస్తోంది. ఏటా 2.5 నుంచి 4.5 శాతం స్థూల జాతీయోత్పత్తిని నష్టపోయే ప్రమాదంఉంది. అంతర్జాతీయ శ్రామిక సంస్థ (ఐఎల్ఓ) లెక్క ప్రకారం ఉష్ణతాపంతో తీవ్రంగా దెబ్బతింటున్న దేశాల్లో భారత్ ఒకటి. వేడిమి వల్ల 1995లో దేశంలో 4.3 శాతం పని గంటలు వృథా అయ్యాయి. వచ్చే 2030 నాటికి ఆ వృథా 5.8 శాతానికి చేరుతుందని అంచనా. దేశంలో గోధుమల ధర పెరగడానికీ పరోక్షంగా వాతావరణ మార్పులే కారణం. ఈ వేసవిలో ఉష్ణపవనాలతో 10 నుంచి 15 శాతం గోధుమ పంట నష్టపోయాం. అదే సమ యంలో ప్రపంచ గోధుమల ఎగుమతిలో ప్రధాన పాత్రధారి ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధంతో సరఫరా చిక్కుల్లో పడింది. గ్యోధుమ పిండి ఖరీదైపోయి, సామాన్యుల చపాతీలపై దెబ్బ పడింది. ఇలాంటి ఉదాహరణలు అనేకం. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు నీటి భద్రత పైనా ప్రభావం చూపనున్నాయి. మరి, నీటి లభ్యతను కాపాడుకోవడంలో, నిల్వ చేసుకోవడంలో ఎలాంటి చర్యలు చేపడుతున్నాం? తాత్కాలిక పరిష్కారాలతో సమస్య తీరేది కాదు. కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణకు విధానపరమైన మార్పులు తప్పనిసరి. పునర్వినియోగ ఇంధనం దిశగా మళ్ళాలి. వేడిని పెంచే ఏసీలు, కార్ల బదులు గాలి ? వెలుతురు ధారాళంగా వచ్చే ఇళ్ళు, చల్లటి మిద్దెలు, హరితవనాల పెంపకం, అనువైన పౌర రవాణా వ్యవస్థలను ఆశ్రయించాలి. వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కీలకం. నిజానికి ప్రతి రాష్ట్రంలో వాతావరణ మార్పును పర్యవేక్షించే సెల్ ఉంది. వాటన్నిటికీ పెద్దగా ప్రధాన మంత్రికి వాతావరణ మార్పుపై సలహాలిచ్చే కౌన్సిల్ కూడా ఉంది. కానీ, 2015 జనవరిలో తొలి సమావేశం తర్వాత మళ్ళీ ఇప్పటి దాకా సదరు కౌన్సిల్ కలిస్తే ఒట్టు. అలాగే, అన్ని రాష్ట్రాల్లోని సెల్స్‌ను కూడా పట్టించుకుంటున్న పాపాన పోలేదు. ప్రకృతి పెనుకేక పెడుతోంది. చెవి ఒగ్గకపోతే ముప్పు మనకీ, మన పిల్లలకే!

# కఠిన నిర్ణయాలపై చర్చోపచర్చలు

విజయవాడ, జూలై 20, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లే కనిపిస్తుంది. కనికరం లేకుండా సీరియస్ గానే ఉందామని నిర్ణయించుకున్నట్లుంది. "ఎలాంటి బంధు ప్రీతి లేదు. రాజీ లేదు. ఎవరు కష్టపడితే వారికే టిక్కెట్లు. ఎవరు అలిగినా సరే. ఎవరు ఏమనుకున్నా సరే. ఎవరు బాధపడినా నాకేం పరవాలేదు. గెలిచే వారికే టిక్కెట్లు. ఆరునెలల్లో కఠిన నిర్ణయాలుంటాయి.'' అంటూ జగన్ నిర్ద్వందంగా జగన్ వ్యాఖ్యానించారు.. దాదాపు 70 మంది ఎమ్మెల్యేలను మారుస్తారని ఎప్పటి నుంచో వినపడుతుంది. గడప గడపకూ ప్రభుత్వం కార్యక్రమం వర్క్ షాప్ లో జగన్ ఈ వ్యాఖ్యలు చేశారు. పార్టీ అధికారంలోకి రావడమే ముఖ్యమని వ్యక్తుతు కాదని జగన్ నిర్మొహమాటంగా చెప్పారు. సీరియస్ వార్నింగ్... అంతర్గత సర్వేల్లో స్థానిక ఎమ్మెల్యేలపై వ్యతిరేకత కారణంగా అధికారాన్ని కోల్పోవడానికి జగన్ ఇష్టపడటం లేదు. ఎమ్మెల్యేల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదిక జగన్ తెప్పించుకుంటున్నారు. నియోజకవర్గాల్లో గ్రూపుల గోల, వర్గ విభేదాలను కూడా సహించబోనని జగన్ సీరియస్ గానే వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. తాను చేయాల్సింది తాను చేస్తున్నానని, మీరు చేయాల్సింది మీరు చేయాలని జగన్ ఎమ్మెల్యలతో జగన్ అన్నారు. తాను చేస్తున్నా క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలు సరిగా పనిచేయకపోతే రిజల్ట్ లో తేడా కొడుతుందని జగన్ సీరియస్ గానే ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. మూడేళ్ల తర్వాత... ఇక మూడేళ్ల వరకూ పెద్దగా పట్టించుకోని ఎమ్మెల్యేలపై వరాలు ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి రెండు కోట్ల అభివృద్ధి నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. మొత్తం 350 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ రెండు కోట్ల రూపాయలతో నియోజకవర్గాల అభివృద్ధికోసం వెచ్చించాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి అభివృద్ధి నిధుల కింద ఈ నిధులను విడుదల చేయనుంది. ఈ నిధులను తమ నియోజకవర్గాల్లో ఉండే తక్షణ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఉపయోగించుకోవాల్సి ఉంటుంది. అభివృద్ధి పనులు చేయలేక వెనకడుగు వేస్తున్న ఎమ్మెల్యేల్లో ఈ నిధులు జోష్ పెంచాలనే జగన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సచివాలయానికి .... ఇక గ్రామ సచివాలయానికి కూడా ఇరవై లక్షలు జగన్ ప్రభుత్వం విడుదల చేయనుంది. ప్రతి నియోజకవర్గంలో 80 వరకూ గ్రామ సచివాలయాలు ఉంటాయి. అంటే ఒక్కొక్క నియోజకవర్గానికి 1.60 కోట్ల నిధులు కేటాయింపు జరుగుతుంది. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ఈ నిధులను ఉపయోగిస్తారు. ఇప్పటి వరకూ జగన్ సంక్షేమాన్ని మాత్రమే పట్టించుకున్నారు. బటన్ నొక్కి లబ్దిదారులకు నగదును అందచేస్తున్నారు. ఇక రెండేళ్లు మాత్రమే ఎన్నికలు ఉండటంతో ఊహించినట్లుగానే అసంతృప్తిగా ఉన్న కొన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను తనవైపునకు తిప్పుకునేందుకు ఈ నిధులను విడుదల చేసినట్లే కనపడుతుంది. వరసగా రెండేళ్లు ఈ నిధులతో పాటు అదనపు అభివృద్ధి పనులను కూడా జగన్ చేపట్టనున్నారన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం.

# తుంగభద్రకు వరద పోటు



కర్నూలు, జూలై 20, కంటిమీద కునుకు లేకుండా గోదావరి వరదలు ఇప్పుడిప్పుడే తగ్గుముఖం పడుతున్నాయి. ప్రవాహం క్రమంగా తగ్గుతోందనుకుంటున్న సమయంలో మరో ముప్పు ఏర్పడింది. రాయలసీమ జిల్లాలకు తాగు, సాగు నీరు అందించే తుంగభద్ర నది పోటెత్తుతోంది. ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటం, తుంగభద్ర జలాశయం నుంచి నీటిని విడుదల చేయడంతో నదిలో ప్రవాహ ఉధ్ధృతి పెరుగుతోంది. క్షణ క్షణానికి ప్రవాహం అధికమవుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. నదీ తీరప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి. తుంగభద్ర డ్యామ్ కు ప్రస్తుతం 1.81లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది. మంత్రాలయం వద్ద తుంగభద్ర ఉధ్ధృతంగా ప్రవహిస్తోంది. నదిలో స్నానాలు చేసేందుకు ఎవరినీ అనుమతించడం లేదు. నీటిలోకి ఎవరూ దిగకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. మాధవరం ఎత్తిపోతల పథకం విద్యుత్ ఉప కేంద్రంలోకి వరద నీరు చేరింది. ఆదివారం సాయంత్రం లోపు వరద తీవ్రత మరింత పెరిగే అవకాశముందని అధికారులు హెచ్చరిస్తున్నారు. తుంగభద్రకు వస్తున్న భారీ వరదను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తగా కర్నూలులోని కేసీ కాలువకు నీటిని విడుదల చేస్తున్నారు. రైతుల నుంచి డిమాండ్ లేకపోవడం, వర్షాలు కురుస్తుండటంతో తక్కువ స్థాయిలోని నీటిని వదులుతున్నారు.మరోవైపు.. జూరాల జలాశయానికి వరద పెరుగుతోంది. జలాశయంలో 7.89 టీఎంసీల నీరు చేరడంతో ఎగువ నుంచి వస్తున్న నీటిని దిగువకు వదులుతున్నారు. జలవిద్యుదుత్పత్తి, 23 గేట్ల ద్వారా 1.56 లక్షల క్యూసెక్కుల వరదను దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు వద్ద వరదనీటి ఉధ్ధృతి పెరిగిన క్రమంలో విద్యుత్తు ఉత్పత్తి తగ్గుతోంది. తుంగభద్ర జలాశయం నుంచి 30 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. ఇది శుక్రవారానికి ఆర్డీఎస్ ఆనకట్టకు చేరే అవకాశం ఉంది. తుంగభద్ర నదిలో వరద ప్రవాహం పెరిగడంతో ముందస్తు జాగ్రత్తగా సుంకేసుల జలాశయాన్ని ఖాళీ చేశారు. అందులో ఉన్న నీటిని దిగువకు వదిలేశారు. సుంకేశుల ద్వారా శ్రీశైలం ఆనకట్టకు నీటిని విడుదల చేశారు.

# నాయకుల మధ్య జిల్లాల విభజన

గుంటూరు, జూలై 20,జిల్లాల విభజన తర్వాత ఉమ్మడి గుంటూరు జిల్లా.. పల్నాడు, బాపట్ల, గుంటూరుగా విడిపోయింది. దానికంటే ముందుగానే గుంటూరు, నరసరావుపే, బాపట్ల లోక్‌సభ పరిధిలో కమిటీలను విభజించేశాయి ప్రధాన పార్టీలు. ఈ మార్పులు.. చేర్పులు తర్వాత పార్టీ నేతల వైఖరిలోనూ ఛేంజ్ కనిపిస్తోంది. ఒకప్పుడు ఉమ్మడి జిల్లాలో కలిసి మెలిసి తిరిగిన నాయకుల మధ్య జిల్లాల విభజన పెద్ద రేఖే గీసిందట. పక్క జిల్లాకి వెళ్లాలంటేనే నాయకులు భయపడుతున్నారట. అక్కడికి వెళ్తే ఆ జిల్లా అధ్యక్షుడు బాధపడతారని ఎవరికి వారు గిరి గీసుకుని.. మడికట్టుకుని నియోజకవర్గాల్లోనే ఉండిపోతున్నారట.ఆయా జిల్లాల్లో అభిమానులు పిలిచినా వెళ్లడం లేదట ఇతర జిల్లాలకు చెందిన నాయకులు. మీకు మాకు చాలా దూరం.. ఎక్కడి వాళ్లు అక్కడ ఉంటేనే ఆరోగ్యం అని సెలవిస్తున్నారట. ఈ ఎఫెక్ట్ ప్రైవేట్ కార్యక్రమాలకూ పాకేసిందట. ఒకప్పుడు ఊ అంటే గుంటూరులో వాలిపోయే నాయకులు .. సిటీలోని ఇళ్లను సైతం ఖాళీ చేసే యోచనలో ఉన్నారట. ఇది ఒక్క అధికారపార్టీలోనే కాదు.. టీడీపీలోనూ ఇదే తంతు కొనసాగుతోందట. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా కమిటీలను విభజించి సమయంలోనే నాయకత్వం బలహీన పడుతోందని కామెంట్స్ వినిపించాయి. కానీ ప్రధాన పార్టీలు ఒకేలా ఆలోచించడంతో సర్దుకోక తప్పలేదు.ఒకప్పుడు ఉమ్మడి జిల్లాలోని 17 నియోజకవర్గాలతో పార్టీ ఆఫీసులు కళకళలాడేవి. ఇప్పుడు ఎవరి దుకాణం వాళ్లదే. పల్నాడు నాయకులు గుంటూరు వచ్చేది లేదు? గుంటూరు నాయకులు బాపట్ల వెళ్లేది లేదు అన్నట్టుగా తయారైంది. అధికార పార్టీలో ఈ అంశంపై పైకి ఎవరూ మాట్లాడకపోయినా.. టీడీపీలో మాత్రం గట్టి చర్చే జరుగుతోందట. జిల్లాల విభజన తర్వాత నాయకత్వ లేమితో సతమతం అవుతున్నట్టు టీడీపీ నాయకులే వ్యాఖ్యానిస్తున్నారు. జిల్లా పార్టీ ఆఫీసుల్లో కార్యక్రమాలు నిర్వహిస్తే ఒకరో ఇద్దరో వస్తున్నారు. అలా వచ్చిన వాళ్లను చూసి.. జిల్లాలో మన బలం ఇంతేనా అనే ఫీలింగ్ కలుగుతోందని చెవులు కొరుక్కుంటున్నాయి శ్రేణులు.ఉమ్మడి గుంటూరు జిల్లా మాదిరి నాయకత్వాలు పటిష్ఠంగా కనిపించాలంటే.. ఇంకేదో చేయాలని ప్రధాన పార్టీల శ్రేణులు కోరుతున్నాయట. అప్పట్లా పనిచేయాలంటే మరింత దృష్టిపెట్టి.. స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేయాలని టీడీపీ అధిష్ఠానానికి అర్జీ పెట్టారట. ఉమ్మడి నాయకత్వాన్ని కొనసాగించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారట. లేకపోతే ఏ కార్యక్రమం చేపట్టినా చప్పగా సాగుతుందని.. బలంగా కనిపించలేమని.. ఇది కేడర్ మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తుందని చెబుతున్నారట. ఒక్క టీడీపీలోనే కాదు.. చాప కింద నీరులా వైసీపీలోనూ ఇదే డిమాండ్ పెరుగుతున్నట్టు సమాచారం. అయితే కేడర్ కోరుతున్నట్టుగా ఉమ్మడి నాయకత్వం సాధ్యమా అన్నది పెద్ద ప్రశ్న. అలా చేస్తే లేని పోని సమస్యలు రావొచ్చని పార్టీ నేతలు భావిస్తున్నారట. మరి.. కేడర్‌లో నెలకొన్న నిస్తేజాన్ని పోగొట్టడానికి ప్రధాన పార్టీలు ఎలాంటి మంత్రం వేస్తాయో చూడాలి.

# విలీనాలతో విద్యకు చిన్నారుల దూరం

విజయవాడ, జూలై 20, భగవంతుని లీలలు ఎవ్వరికీ అర్ధంగావంటారు మతప్రచారకులు. ఎప్పుడు ఏది జరుగుతుందన్నది పరమాత్మునకే ఎరుక అని బోధచేస్తుంటారు. అందువల్ల సామాన్యమానవులం పెద్దగా దాన్ని గురించి ఆలోచించవద్దని, నీతిగా బతకమనీ బోధిస్తుంటారు గురువులు. కానీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పరిపాలనా లీలలు ఆయనంతట ఆయనే ప్రజలకు అర్ధమయ్యేలా చేస్తుంటారు. వ్యర్ధానికి అసలు అర్ధం ఆయనే ప్రజలకు తెలియజేయడం మరెవ్వరివల్లా ఏ ప్రభుత్వం వల్లా కాలేదు. రాష్ట్రంలో పాఠశాలల విలీనం పేరుతో విద్యార్ధులను పక్క వీధికి కాకుండా పది కిలోమీటర్ల ప్రయాణానికి సిద్ధపడేలా చేశారు. అందుకు పూర్తి విరుద్ధంగా గ్రామాల్లో ప్రజలు పక్కనే వున్న పచారీ కొట్టుకు వెళ్లలేరని రేషన్ సరుకునంతా బండ్ల మీద ఇళ్ల వద్దకే తోలుతున్నారు.. వాహనాలుపెట్టి రేషన్ సామాన్లు అందించే వ్యాపారంతో ఎవరికి లబ్ధి కలుగుతుందో గానీ, ఆ వాహనాలేవో పిల్లల్ని బడికి తీసికెళ్లేందుకు క్యాబ్‌లుగా పెడితే తల్లిదండ్రులు వేనోళ్ల కీర్తించేవారు కదా జగనన్నా! ఈ సలహాదారులెవరూ ఇటువంటివి చెప్పరేమో! జగన్ ఈ విధంగా ప్రజల ధనం వృధా చేస్తున్నారని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దానిపై విచారణ చేపట్టిన కోర్టు పలు ప్రశ్నలకు సమాధానం చెప్పమని కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ ఈ మేరకు ఆదేశాలు జారీచేశారు. విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.పక్కనే ఉన్న చౌకధరల దుకాణాలకు వెళ్లకుండానే ఇంటి వద్దే సరకులు ఇస్తామనడంలో హేతుబద్ధత ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. సరకులు పంపిణీ చేసినందుకు వాహనాల ద్వారా ప్రజాధనాన్ని భారీగా వినియోగిస్తున్నారని కోర్టు పేర్కొంది. వీలు చూసుకుని ప్రజలు అరగంట కేటాయిస్తే రేషన్ దుకాణానికి వెళ్లి సరుకులు తెచ్చుకోవచ్చని, ఆ స్థితిలో కూడా పేదలు లేరా అని ఏపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. రేషన్ సరుకుల పంపిణీకి డీలర్ కు ఇచ్చే కమిషన్ కంటే డోర్ డెలివరీ ద్వారా ప్రజాధనం భారీగా దుర్వి నియోగం అవుతుందని కోర్టు అభిప్రాయపడింది.రేషన్ షాపులకు రాకుండా డోర్ డెలివరీ చేయడానికి చేసే ఖర్చుతో పేదలకు మరిన్ని రేషన్ సరుకులు అందించవచ్చని కోర్టు సూచించింది. సరకుల సరఫరా, చౌకదుకాణాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం నిధులిస్తున్నదని.. మరి కేంద్రం నుంచి రేషన్ డోర్ డెలివరీకి అనుమతి తీసుకున్నారా, ఏ నిబంధన లను అనుసరించి వాహనాల ద్వారా ఇంటింటికీ సరకుల పంపిణీకి సిబ్బందిని నియమించారు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. తమ ప్రశ్నలకు వివరణ ఇస్తూ కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని ఆదేశించింది. విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. వాహనాల ద్వారా ఇంటివద్దకే సరకుల సరఫరా పథకాన్ని, అందుకు సంబంధించిన జీవోలను సవాలు చేస్తూ 'ఏపీ చౌకధరల దుకాణదారుల సంక్షేమ సంఘం' హైకోర్టులో పిటిషన్ వేసింది. పిటిషనర్ల తరఫు న్యాయవాది కె.శ్రీనివాస్ వాదనలు వినిపించారు. ఇంటి వద్దకే రేషన్ పంపిణీ పథకం కోసం రూ.వందల కోట్లు ఖర్చు చేస్తున్నా ఉద్దేశం సక్రమంగా నెరవేరుతున్నట్లు కనిపించడం లేదన్నారు. మొబైల్ వాహనం ఎప్పుడొస్తుందో తెలీక నిరుపేదలు, రోజుకూలీలు పనులు మానుకొని ఇంటి వద్దే ఎదురుచూడాల్సి వస్తుందన్నారు. ఇంటింటికీ రేషన్ పథకం అమలు కోసం ఏపీ ప్రభుత్వం దాదాపు 92 వేల మందిని నియమించగా, వాహన దారుకు ఒక్కొక్కరికి నెలకు రూ.21 వేలు చెల్లిస్తున్నారని కోర్టుకు తెలిపారు. రేషన్ డెలివరీ వాహనాల కోసం సైతం రూ.600 కోట్లు ఖర్చు చేశారని కోర్టుకు తెలిపారు. కేవలం ఏజెన్సీ ప్రాంతాల్లో కొండలు, గుట్టలు దాటి గిరిజనులు సరకులు తెచ్చుకోవాల్సి ఉంటుందని, అలాంటి చోట రేషన్ డోర్ డెలివరీ చేస్తే అర్థం ఉంటుందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. వివరాలు సమర్పించాలంటూ ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు.ప్రభుత్వాలు పలు విధానాలు అమలు చేస్తాయని అందులో భాగంగా రేషన్ సరుకులని పేద ప్రజలకు ఇంటింటికీ సరఫరా చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు ఏజీ శ్రీరామ్. ఇలాంటి ప్రభుత్వ విధాన నిర్ణయాలలో న్యాయస్థానం జోక్యం చేసుకోకూడదన్నారు. అయితే న్యాయస్థానం అడిగిన ప్రశ్నలకు పూర్తి వివరణతో కౌంటర్ దాఖలు చేస్తామని చెప్పారు.

# వేడెక్కిన అనంతపురం టీడీపీ రాజకీయాలు

అనంతపురం, జూలై 20, పెనుకొండ టీడీపీ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. మాజీ ఎమ్మెల్యే పార్థసారథి వ్యతిరేకులంతా ఒక్కటి అవుతున్నారు. ఒకప్పుడు పార్టీకి కంచుకోటగా ఉన్న నియోజకవర్గంలో ఈ పరిణామాలు తమ్ముళ్లను కలవర పెడుతున్నాయట. గతంలో పెనుకొండ పరిటాల రవి కోట. ఆ సమయంలో పార్టీ నేతల మధ్య విభేదాలు ఉండేవి కావు. జడ్పీ ఛైర్మన్, ఎంపీ, రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన పార్థసారథి టైమ్‌లోనూ ఇది కొనసాగినా.. ఇప్పుడిప్పుడే మార్పులు కనిపిస్తున్నాయి. గత ఎన్నికల్లో ఆయన ఓడిన తర్వాత ఇక్కడ పూర్తిగా పట్టు సాధించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది. సరిగ్గా ఇదే సమయంలో టీడీపీలోని వర్గపోరు తారాస్థాయికి చేరుకుంది.అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న పార్థసారధికి.. టీడీపీ ఎంపీ నిమ్మల కిష్టప్పకు పడేది కాదు. పార్థసారధికి తెలియకుండా పెనుకొండలో కిష్టప్ప కార్యక్రమాలు నిర్వహించడం నిప్పు రాజేసింది. అలాగే ఎంపీని పట్టించుకోకుండా పార్థసారథి సొంతంగా కార్యక్రమాలు చేపట్టేవారు. కిష్టప్ప సొంతూరు గోరంట్ల పెనుకొండ నియోజకవర్గంలోనే ఉంది. 2019లోనే ఆయన ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. కానీ.. అధినేత వారించడంతో మళ్లీ ఎంపీగా పోటీ చేశారు. ఈ వర్గపోరు కూడా పార్థసారథి ఓటమికి కారణంగా విశ్లేషిస్తారు. ఇప్పుడు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కురుబ సవిత కదలికలు పెనుకొండ పార్టీలో కాక రేపుతున్నాయి. ఆమె కూడా టికెట్ ఆశిస్తుండటమే దానికి కారణం.గతంలో పార్థసారధికి సవితకు విబేధాలు ఏమీ లేవు. సవితను ప్రోత్సహించింది కూడా పార్థసారథే. అయితే నియోజకవర్గంలో ఆయనంటే కొంత వ్యతిరేకత కనిపిస్తుండటంతో అదే సామాజికవర్గానికి చెందిన తాను ఎందుకు బరిలో దిగకూడదని సవిత లెక్కలేస్తున్నారట. ఆ మధ్య పెనుకొండ మున్సిపల్ ఎన్నికల్లో సవితకు పార్టీ అధిష్ఠానం కీలక బాధ్యతలు ఇచ్చింది. ఇద్దరూ కష్టపడి పని చేస్తే.. టికెట్ సంగతి తర్వాత చూద్దామని చెప్పారట చంద్రబాబు. అయితే పెనుకొండలో జరిగే కార్యక్రమాలను ఇద్దరూ వేర్వేరుగా చేపట్టడం వల్ల కార్యకర్తలు అయోమయంలో పడుతున్నారట. విబేధాలను సరిదిద్దేందుకు కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు అమరావతికి పిలిపించి మాట్లాడుతున్నారు. అలాగే పెనుకొండ నేతలకు ఆహ్వానం వెళ్లింది. ఇదే టైమ్ అనుకున్నారో ఏమో.. పార్థసారధి వ్యతిరేకులంతా ఒక్కటయ్యారట.మాజీ ఎంపీ కిష్టప్ప, సవిత ఒక్కటైనట్టు ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో పార్థసారథికి టికెట్ రాకూడదు.. మన ఇద్దరిలో ఎవరికి ఇచ్చినా కలిసి పనిచేయాలి అనే ఒడంబడిక కుదిరిందట. సవితకు జిల్లాలోని మరికొందరు నేతలు మద్దతుగా నిలుస్తున్నారట. దీంతో అందరి దృష్టీ టీడీపీ సమన్వయకర్తలు నిర్వహించే మీటింగ్‌పై పడింది. అక్కడ ఎవరెవరు ఏం చెబుతారు? టికెట్‌పై క్లారిటీ వస్తుందా? ఎవరు ఎవరికి మద్దతిస్తారు? అని ఆరా తీస్తున్నారట తెలుగు తమ్ముళ్లు. మరి.. పెనుకొండ విభేదాలకు టీడీపీ పెద్దలు ఎలా చెక్ పెడతారో చూడాలి.

# 10 కోట్ల డోసులతో ఏపీ ఫస్ట్

విజయవాడ, జూలై 20, (న్యూస్ పల్స్)కొవిడ్-19 బూస్టర్ డోస్ టీకా విషయంలో తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అగ్ర స్థానంలో నిలిచింది. ఏపీలో ఇప్పటికే సుమారు 59 లక్షల మంది ఈ మూడో డోస్ వేయించుకున్నారు. దేశం మొత్తమ్మీద ఏ రాష్ట్రంలోనూ లేదా ఏ కేంద్ర పాలిత ప్రాంతంలోనూ ఇంత తక్కువ వ్యవధిలో ఇంత ఎక్కువ మంది బూస్టర్ డోస్ తీసుకోలేదు. ఆంధ్రప్రదేశ్‌లో మూడు డోసులూ వేయించుకున్నవారి సంఖ్య ప్రస్తుతానికి 9.8 కోట్లకు చేరింది. మరికొద్ది రోజుల్లో 10 కోట్ల మార్క్ కూడా దాటబోతోంది. ఈ దిశలో శరవేగంగా దూసుకెళుతోంది.పెద్దోళ్లకు బూస్టర్ డోస్‌ని ఉచితంగానే ఇస్తుండటంతో జనం భారీగా క్యూ కడుతున్నారు. ఏపీలో వయోజనులు, 15-18 ఏజ్ గ్రూప్‌వాళ్లు ఇప్పటికే వంద శాతం రెండు టీకాలు వేయించుకున్నారు. 12-14 ఏజ్ గ్రూప్‌వాళ్లు మొత్తం 14.9 లక్షల మంది ఉండగా 14.8 లక్షల మంది రెండు డోసులూ తీసుకున్నారు. ఈ ఏజ్ గ్రూప్‌లోనూ సెంట్ పర్సెంట్ వ్యాక్సినేషన్ ఫీట్‌ను త్వరలో చేరుకోనుంది. ఆంధ్రప్రదేశ్‌లో గడచిన మూడు నెలల్లోనే దాదాపు 55 లక్షల మంది టీకాలు వేయించుకోవటం చెప్పుకోదగ్గ విషయం.అక్కడ 18-60 ఏజ్ గ్రూప్‌వాళ్లకు బూస్టర్ డోస్‌ను ఈ నెల 15 నుంచి ఇస్తున్నారు. వ్యాక్సినేషన్ విషయంలో ఏపీ ఇలా రికార్డులు నెలకొల్పుతున్నప్పటికీ రోజూ నమోదవుతున్న కొత్త కరోనా కేసుల సంఖ్య సైతం మరోసారి పెరుగుతోంది. మే నెలలో నిత్యం పది కన్నా ఎక్కువ పాజిటివ్ కేసులు వచ్చేవి కాదు. కానీ ఇప్పుడు రోజుకి ఏకంగా 400 నుంచి 500 మంది వరకు ఈ మహమ్మారి బారిన పడుతున్నారు. జూన్ 8 వరకు కూడా డైలీ యాక్టివ్ కేసుల సంఖ్య పట్టుమని వంద దాటేది కాదు. ఇప్పుడది 2,760 వద్ద ఉంది. జూన్‌లో సగటు పాజిటివిటీ రేట్ 2.9 శాతం ఉండగా జూలైలో 10 శాతం దాటింది.బూస్టర్ డోస్‌ను ఎక్కువ మంది వేయించుకోవటానికి ఇది కూడా ఒక కారణం కావొచ్చని పరిశీలకులు అంటున్నారు. 2020, 2021 సంవత్సరాల్లో కరోనా పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడు కేసుల కట్టడికి సీఎం జగన్ సరైన చర్యలు చేపట్టలేదని ప్రతిపక్ష పార్టీలు విమర్శించేవి. ఆ స్థితి నుంచి రాష్ట్రం ఇవాళ వ్యాక్సినేషన్ విషయంలో దేశంలోనే మొదటి స్థానాన్ని ఆక్రమించటం గొప్ప పరిణామమని అంటున్నారు. ఈ ఘనత సాధించటంలో వైద్య సిబ్బంది పాత్ర కీలకమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అందుకే వాళ్లకే ఈ ప్రశంసలు దక్కాలి.

# బోల్తా పడిన ట్యాంకర్

గుంటూరు, జూలై 20, పల్నాడు జిల్లా నకరికల్లు మండలం చల్లగుండ్ల వద్ద నార్కట్ పల్లి ? అద్దంకి హైవేపై యాక్సిడెంట్ జరిగింది. చెన్నైనుంచి హైదరాబాద్( వెళ్తున్న మంచి నూనె ట్యాంకర్ అదుపు తప్పి హైవేపై బోల్తా పడింది. ట్యాంకర్?లో ఉన్న మంచి నూనె రోడ్డు పక్కనున్న గుంతలో పడి నిల్వ ఉండిపోయింది. విషయం తెలుసుకున్న సమీప గ్రామాల ప్రజలు.. అక్కడికి ఎగబడి వచ్చారు. నూనె తీసుకు వెళ్లేందుకు భారీ సంఖ్యలో క్యాన్లు, బిందెలు, డబ్బాలతో చేరుకున్నారు. అందినకాడికి నూనెను నింపుకుని వెళ్తున్నారు. నకరికల్లు పోలీసులు స్పాట్‌కు చేరుకుని జనాన్ని అదుపు చేసేందుకు ప్రయత్నించారు.

# గోదావరి వరదలు

శాశ్వత పరిష్కారం ఎప్పుడు



రాజమండ్రి, జూలై 20, గోదావరి నదిలో ఉవ్వెత్తున వరదనీరు పోటెత్తి ప్రహిస్తోంది. దీంతో ఇరు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలు వరద ముంపుతో అల్లాడిపోతున్నారు. వరద విలయంతో వందలాది లంక గ్రామాల వాసులు గజగజలాడుతున్నారు. తినడానికి తిండి లేక, తాగేందుకు నీరు లేక, తలదాచుకోవడానికి చోటు లేక తల్లడిల్లిపోతున్నారు. లక్షల కోట్ల రూపాయల పంటలు నీటమునిగాయి. వేలాది పశువులు, పెంపుడు పక్షులు, సామాగ్రి వరద ఉధృతిలో కొట్టుకుపోయాయి.తెలంగాణలోని పవిత్ర పుణ్య క్షేత్రం భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. భద్రాచలం వెళ్లేందుకు నిర్మించిన శబరినదిపై వంతెన పైనుంచి కూడా వరదనీరు ప్రవహిస్తోంది. భద్రాచలం క్షేత్రంలో వరదనీరు ముంచెత్తేసింది. భద్రచాలం వద్ద గోదావరి నీటిమట్టం అత్యంత ప్రమాదకర స్థాయిలో 71 అడుగులకు చేరుకుంది. నిర్మాణంలో ఉన్న పోలవరం ప్రాజెక్టు వద్ద కూడా వరద గోదావరి ఉవ్వెత్తున ప్రవహిస్తోంది. దిగువన తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద వరద పోటెత్తి ప్రవహిస్తోంది. ధవళేశ్వరం వద్ద గోదావరి వరదనీరు సుమారు 21 అడుగులకు చేరింది. దీంతో అధికారులు 175 బ్యారేజీ గేట్లు ఎత్తివేసి సముద్రంలోకి 23 లక్షల 94 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వందేళ్ల చరిత్రలో 41 పర్యాయాలు గోదావరి నదిలో భారీ వరదలు ముంచెత్తాయి. వరద పోటెత్తినప్పుడల్లా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అన్నింటినీ పోగొట్టుకుని అతలాకుతలం అయిపోతూనే ఉన్నారు. 1853 నుంచీ చూసుకుంటే.. ధవళేశ్వరం వద్ద రికార్డు స్థాయిలో అత్యధికంగా 1986 ఆగస్టు 16న 35.1 లక్షల క్యూసెక్కుల వరదనీరు ప్రవహించినట్లు రికార్డయింది. అంతకు ముందు 1953 ఆగస్టు 19న రెండో అత్యధిక వరదగా నమోదై 30 లక్షల క్యూసెక్కులు ప్రవహించింది. 2006 ఆగస్టు 7వ తేదీన ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 28.5 లక్షల క్యూసెక్కుల వరద రికార్డయింది. 1990 ఆగస్టు 25న 27.8 లక్షల క్యూసెక్కుల వరదనీరు, 2010 ఆగస్టు 9న 20.1 లక్షల క్యూసెక్కుల వరదనీరు నమోదైంది. ఇక తాజాగా గోదావరికి వచ్చిన వరద 21 నుంచి 22 లక్షల క్యూసెక్కులకు చేరుతుందని నీటిపారుదల శాఖ అధికారులు అంచనా వేశారు. అంటే.. గోదావరి నది చరిత్రలో 41 సార్లు వచ్చిన వరదల్లో ఈసారా నాలుగో లేదా ఐదో అతిపెద్ద వరదగా రికార్డు అవుతుందని అధికారులు చెబుతున్నారు.అయితే.. పదుల సార్లు గోదావరి వరదలు పోటెత్తి గ్రామాలకు గ్రామాలనే ముంచేసి, లక్షల కోట్ల ఆస్తులకు నష్టం కలిగిస్తున్నా.. వేలు, లక్షల మూగజీవాలు మృత్యువాత పడుతున్నా ముందస్తు చర్యలు తీసుకోకుండా ప్రభుత్వాలు ఏమి చేశాయనే ప్రశ్న తలెత్తుతోంది. ఇంటికి చుట్టం వచ్చిన తర్వాత పొయ్యి వెలిగించినట్టు ఏవో తాత్కాలిక చర్యలే



తప్ప వరదలతో జననష్టం, ఆస్తి నష్టం జరగనివిధంగా ప్రభుత్వాలు శాశ్వతంగా చేసిన ప్రయత్నాలేవీ లేవనేది బాధితులందరి నోటా వినిపిస్తున్న విమర్శ. వరదలు ముంచెత్తుకు వచ్చిన తర్వాత నది కరకట్టలపై కొన్ని ఇసుకబస్తాలు వేయడమే తప్ప ఏటి గట్లను పటిష్టంగా ఏర్పాటు చేసే దిశగా ఏ ఒక్క ప్రభుత్వమూ చర్యలు చేపట్టలేదనేది వాస్తవం అంటున్నారు.వరదనీరు ఊళ్లను ముంచెత్తిన తర్వాత బాధిత గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వారికి అరకొరగా భోజన, వసతి సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటున్నాయనే విమర్శలు ఉన్నాయి. వరదపోటు ఎక్కువైనప్పుడు ఆర్మీని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దింపుతున్నాయి తప్ప బాధితుల కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపెట్టకుండా ఉపేక్షిస్తున్నాయంటున్నారు. ఇప్పటికైనా వరద కష్టాల నుంచి తమను శాశ్వతంగా బయటపడేసేందుకు సరైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాలను బాధితులు వేడుకుంటున్నారు.

## లంక గ్రామాల్లో ఆకలి కేకలు

రాజమండ్రి జూలై 20, (న్యూస్ పల్స్)గోదావరి నది వరద ఉధృతి క్రమేపి తగ్గుముఖం పట్టింది. అయితే కోనసీమ జిల్లాలోని అనేక లంక గ్రామాలు ఇంకా వరద నీటిలోనే ఉన్నాయి. పి. గన్నవరం, రాజోలు, అంతర్వేది, మామిడికుదురు, సఖినేటిపల్లి, మల్కిపురం తదితర ప్రాంతాల్లోని పలు గ్రామాలు ఇంకా వరద ముంపులోనే చిక్కుకుని ఉన్నాయి. దీంత వరద బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తినడానికి తిండి లేక, తాగడానికి తాగు నీరు లేక వరదబాధితులు ఆకలికేకలు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో పీ.గన్నవరం మండలంలోని నాగులంక గుట్టాయిలంక వద్ద వరద బాధితులు. తమకు ఆహార పొట్లాలు అందలేదని రాస్తారోకో చేశారు. వరద బాధితులకు ఆహారం విషయంలో అధికార ప్రతిపక్ష పార్టీలకు మధ్య వివాదం చోటు చేసుకుంది. వరద బాధితులకు భోజనాల విషయంలో నాగుల్లంక సర్పంచ్ యల్లమిల్లి క్రిష్ణ వేణి భర్త యల్లమిల్లి చిట్టిబాబు .. తనపై వైసిపి నాయకుడు దాడి చేసాడని ఆవేదన వ్యక్తం చేశాడు. నాగుల్లంక ప్రజలు . రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు డౌన్ డౌన్ అంటూ బాధితులు నినాదాలు చేశారు. తనపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయడం మానేసి.. పోలీసులు వరద బాధితులకు సహాయం అందజేస్తున్న తమపై కేసు పెట్టడానికి వెళ్లారని సర్పంచ్ భర్త చిట్టి బాబు తమ ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు రాజోలు దీవిలోని అనేక గ్రామాలు ఇంకా వరద ముంపులోనే చిక్కుకున్నాయి. అనేక గ్రామాల్లో వరద ఉధృతి కొనసాగుతుండడంతో.. లంక గ్రామస్థులు ఇంకా పడవలు పైనే ప్రయాణం సాగిస్తున్నారు. అప్పనపల్లిలో వరద కొనసాగుతుంది. అయితే పంచాయతీవారు తమకు పెడుతున్న భోజనం తినలేక పోతున్నామంటూ.. వరద బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు..పంచాయతి సిబ్బంది పంపిన భోజనం తిన లేక మెత్తబడిపోయిన అన్నాన్ని గ్రామస్థులు కుక్కలకు పెడుతున్నారు

## వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న నారాయణ

తిరుపతి, జూలై 20, మెగాస్టార్ చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని సీపీఐ సీనియర్ నేత నారాయణ తెలిపారు. తాను చేసిన వ్యాఖ్యలకు చింతిస్తున్నానని అన్నారు. మెగా అభిమానులు ఈ వ్యాఖ్యలను మర్చిపోవాలని కోరారు. చిరంజీవి రంగులు మార్చే వ్యక్తని, పవన్ కల్యాణ్ ల్యాండ్‌మైన్ అంటూ నారాయణ నిన్న విమర్శించారు.అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ వేదికపైకి నటుడు చిరంజీవిని ఆహ్వానించడం పెద్ద పొరపాటని ఆయన వ్యాఖ్యనించారు. రాజకీయంలో రంగులు మార్చే చిరంజీవికి బదులుగా అల్లూరి సీతారామరాజు సినిమాలో నటించిన నటశేఖర కృష్ణను వేదికపైకి పిలుస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు.

## దర్శనానికి 6 గంటలు

తిరుపతి, జూలై 20, తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. శ్రీవారి దర్శనానికి 6 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు తెలిపారు . శ్రీవారి సర్వదర్శనానికి లేపాక్షి క్యూలైన్ వరకు భక్తులు వేచి ఉన్నారు. నిన్న 74,503 మంది భక్తులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకోగా 30,884 మంది తలనీలాలు సమర్పించు కున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 4.42 కోట్లు వచ్చిందని వెల్లడించారు.

## పాల కోసం వెళ్లి శవమైన చిన్నారి

హైదరాబాద్ జూలై 20,నగరంలోని ఎల్బీనగర్ లో దారుణం చోటుచేసుకుంది. పాలు ప్యాకెట్ తెస్తానని ఇంటినుంచి బయటకు వెళ్లిన 9నెలల చిన్నారి శవమైంది. దీంతో కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. నగరంలోని ఎల్బీనగర్ లోని చింతల్ కుంట- మధురానగర్ కాలనీ లో ఓ కుటుంబం నివాసం వుంటున్నారు. వారికి వర్షిత అనే 9 నెలల కూతురు వుంది. ఇంట్లో నుండి పాల ప్యాకెట్ కోసం వెళ్లింది వర్షిత. అయితే..వెళ్లిన కూతురు ఎంతసేపటికి రాకపోవడంతో.. తల్లిదండ్రులు ఆందోళన చెందారు. పాపకోసం వెతుకుతుండగా చంద్రపురి కాలనీ రోడ్ నెంబర్ 2లో ఓ బిల్డింగ్ వద్ద వర్షిత శవమై కనిపించింది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే పాలకోసం బయటకు వచ్చిన చిన్నారిని ఎవరో ఆటోలో తీసుకువచ్చినట్లు స్థానికులు పోలీసులకు తెలిపారు. పాల కోసం వచ్చిన చిన్నారిని ఎవరైనా ఆటోలో తీసుకువచ్చి బిల్డింగ్ పై నుంచి ఎందుకు తోసేసారని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. అయితే మరోవైపు ఇది హత్యా ? లేదా ప్రమాదవశాత్తూ చిన్నారి కిందపడిందా అనే కోణంలో విచారణ చేస్తున్నారు. అసలు పాల ప్యాకెట్ తెస్తానని చెప్పి రూ.20 తీసుకుని ఇంట్లో నుంచి వెళ్లిన పాప ఆటోలో బిల్డింగ్ దగ్గరకు ఎలా , ఎవరు తీసుకు వచ్చారనే కోణంలో ఎల్బీనగర్ ఏసీపీ శ్రీధర్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

## గంట శ్రీను...మారిందా



విశాఖపట్టణం, జూలై 20, మూడేళ్ల నుంచి పార్టీకి దూరంగా ఉన్నారు. పార్టీ అధినేతను కూడా పట్టించుకోలేదు. కానీ మనసు మారిందేమో. చంద్రబాబును కలిసి తాను పార్టీలోనే ఉన్నానని చెప్పారు గంటా శ్రీనివాసరావు. విశాఖలోని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచిన గంటా శ్రీనివాసరావు మూడేళ్ల నుంచి అంటీముట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు. టీడీపీలోని దాదాపు అందరు ఎమ్మెల్యేలపై కేసులు నమోదయినా గంటా మాత్రం ఇంతవరకూ పోలీస్ స్టేషన్ గడప తొక్కలేదు. వైసీపీ ప్రభుత్వంతో పెట్టుకోవడం ఎందుకులేనన్న ధోరణితో ఆయన వ్యవహరిస్తూ వస్తున్నారు. గంటా శ్రీనివాసరావు రూటే వేరు. ఆయన స్టయిల్ డిఫరెంట్ గా ఉంటుంది. అధికారంలో ఉన్నప్పుడు ఆయన చేసే హడావిడి అంతా ఇంతా కాదు. ఏదో ఒకటి చేసి మంత్రివర్గంలో స్థానం సంపాదించుకుంటారు. అదే విపక్షంలో ఉన్నప్పుడు ఆయన మౌనంగానే ఉంటుంటారు. మూడేళ్ల నుంచి అసెంబ్లీ సమావేశాలకు వచ్చిందీ తక్కువ సార్లే. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను నిరసిస్తూ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అప్పటి నుంచి అసెంబ్లీ సమావేశాలకు రావడమే మానేశారు. తన నియోజకవర్గంలోనూ పెద్దగా పర్యటించరు. ఆయన తన అనుచరుల చేత పనులు అక్కడ నడిపిస్తారు. పట్టించుకోని బాబు... ఇక పార్టీ సమావేశాలకు కూడా గంటా శ్రీనివాసరావు దూరంగా ఉంటారు. మహానాడు సమావేశానికి కూడా ఆయన గైర్హాజరయ్యారు. ఇక టీడీఎల్పీ మీటింగ్ లు అన్నా పెద్దగా పట్టించుకోరు. ఇటీవల మినీ మహానాడుల కోసం చంద్రబాబు విశాఖ వెళ్లారు. ఎయిర్ పోర్టుకు వెళ్లి చంద్రబాబును కలిసే ప్రయత్నం చేశారు. అయితే చంద్రబాబు ఆయనను పెద్దగా పట్టించుకోలేదు. చిరునవ్వు నవ్వి వెళ్లిపోయారు. పెద్దగా మాట్లాడకపోవడం, గంటాను గురించి పట్టించుకోక పోవడంతో ఆయనలో ఆలోచన మొదలయింది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అయ్యన్న పాత్రుడే అంతా అయి వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు కూడా అయ్యన్నకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అయ్యన్న పాత్రుడిపై అనేక కేసులు నమోదయ్యాయి. విశాఖ టీడీపీలో ఇప్పుడు అయ్యన్న కీలక నేత. సీనియర్ నేత కూడా కావడంతో ఆయనకు భవిష్యత్ లోనూ ప్రయారిటీ ఉంటుంది. కష్టకాలంలో దూరంగా ఉన్న గంటా శ్రీనివాసరావును పట్టించుకోవాల్సిన అవసరం లేదని పార్టీ నేతలకు చంద్రబాబు చెప్పినట్లు తెలిసింది. వాస్తవానికి గంటా శ్రీనివాసరావు జనసేనలో చేరేందుకు ప్రయత్నించారంటారు. మరి ఎక్కడ తేడా కొట్టిందో తెలియదు కాని ఆయన మళ్లీ టీడీపీ వైపు చూస్తున్నారు. గంటాకు టీడీపీ తప్ప మరో ఆప్షన్ లేకుండా పోయింది. దీంతో రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా చంద్రబాబు ఇంటికి వచ్చి స్వయంగా కలిశారు. పార్టీ కార్యాలయానికి వెళ్లకుండా నేరుగా చంద్రబాబు ఇంటికి వెళ్లడం వెనక కూడా గంటా ఆలోచన ఉందట. చంద్రబాబు రియాక్షన్ చూసిన తర్వాత యాక్టివ్ కావాలని గంటా శ్రీనివాసరావు భావించే ఆయన ఇంటికి వెళ్లినట్లు తెలిసింది. ఇంటికి వచ్చిన గంటా శ్రీనివాసరావును చంద్రబాబు బాగానే రిసీవ్ చేసుకున్నా ఆయనకు అంత సీన్ భవిష?యత్ లో ఉండదని అంటున్నారు పార్టీ నేతలు. టీడీపీ క్రమంగా పుంజుకుంటుండటంతో గంటా టీడీపీలో యాక్టివ్ కావాలని చూస్తున్నట్లుంది. కానీ టీడీపీ లో తనకు ప్రయారిటీ లేకపోయినా ఏదో ఒక పార్టీలో చేరి తిరిగి నెగ్గగలిగిన సత్తా గంటాకు ఉందంటున్నారు. అది జనసైన అయినా కావచ్చు. అధికార వైసీపీ అయినా కావచ్చు. చెప్పలేం.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల ఎంపిక కోసం రోస్టర్ విడుదల



అన్ని కేటగిరీల్లో 50% మహిళలకు కేటాయింపు

జిల్లా కలెక్టర్ వి.విజయ రామరాజు

బద్వేలు కడప జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల నియామక ప్రక్రియలో తాజాగా విడుదల చేసిన రోస్టర్ పాయింట్ల ఆధారంగా ఎంపిక జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.విజయ రామరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలో గతంలో చేపట్టిన పలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల స్థానాలలో రోస్టర్ పాయింట్లను మారుస్తూ.. నూతనంగా జాబితాను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కారణంగా జిల్లాలోని 10 వ్యవసాయ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల స్థానాల్లో అభ్యర్థుల మార్పు జరగనుందన్నారు.గతంలో ఓసికి కేటాయించిన కడప వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) చైర్మన్ స్థానాన్ని.. బీసీ (ఉమెన్) కు కేటాయించడం జరిగిందన్నారు. బద్వేలు ఏఎంసి కి సంబంధించి.. గతంలో ఓసి (ఉమెన్) కు కేటాయించగా.. ప్రస్తుతం బీసీ (ఉమెన్)కు మార్పు చేయడం జరిగిందన్నారు.ఎర్రగుంట్ల ఏఎంసి స్థానం గతంలో ఎస్టీ (ఉమెన్) కు కేటాయించగా.. ప్రస్తుతం బీసీ (ఉమెన్) కు మారిందన్నారు.జమ్మలమడుగు ఏఎంసి స్థానం గతంలో ఓసి కి కేటాయించగా.. ప్రస్తుతం ఓసి (జనరల్) కు కేటాయించారు.మైదుకూరు ఏఎంసి స్థానం గతంలో ఎస్సి (ఉమెన్) కు కేటాయించగా.. తాజా మార్పులతో ఓసి (జనరల్) కు మారింది. కమలాపురం ఏఎంసి స్థానం గతంలో.. ఓసీకి కేటాయించగా ప్రస్తుతం.. ఓసి (జనరల్) మార్పు కరిగింది.నూతనంగా ఏర్పాటు చేయనున్న సింహాద్రిపురం ఏఎంసి స్థానాన్ని.. ఓసి (జనరల్) కు కేటాయించడం జరిగిందన్నారు.) ప్రొద్దుటూరు ఏఎంసి స్థానం గతంలో బీసీ (ఉమెన్)కు కేటాయించగా ప్రస్తుతం ఓసి (ఉమెన్) కు కేటాయించారు.) పులివెందుల ఏఎంసి స్థానం గతంలో ఎస్సి కి కేటాయించగా.. ప్రస్తుత రోస్టర్ మార్పులో ఏ మాత్రం మార్పు జరగక పోవడంతో ఎస్సి స్థానం అలాగే వుంది.సిద్దవటం ఏఎంసి స్థానం గతంలో ఓసి (ఉమెన్) కు కేటాయించగా.. ప్రస్తుతం ఎస్సి (ఉమెన్) కు మార్పు చేయడం జరిగింది.తాజా రోస్టర్ పాయింట్ల మార్పుతో.. జిల్లాలో మొత్తంగా ఓసి (50%)కి 5 స్థానాలు, బీసీ (29%)కి 3 స్థానాలు, ఎస్సి (15%)కి 2 స్థానాలు, ఎస్టీ (6%)కి 0 స్థానాలు.. కేటాయింపబడ్డాయన్నారు. ఈ రోస్టర్ విధానంలో మొత్తం మీద అన్ని కేటగిరీలలోను 50% ఖచ్చితంగా మహిళలకు కేటాయించేలా చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆల్ పార్టీ మీటింగ్ లో శ్రీలంక రచ్చ

న్యూఢిల్లీ, జూలై 20, (న్యూస్ పల్స్)లంక తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కుంటోంది. మునుముందు మన దేశంలో కూడా ఈ పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ నేతృత్వంలోకేంద్ర ఆర్థిక శాఖ ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో హెచ్చరించారు. ఈ సమావేశానికి కేంద్ర, రాష్ట్రాల్లోని అన్నీ పార్టీలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ఈ ప్రజెంటేషన్‌లో శ్రీలంక ఆర్థిక పరిస్థితులు పతనమవ్వడానికి గల కారణాలను జైశంకర్ వివరించి చెప్పారు.ఈ ప్రజెంటేషన్‌లో ఆయన ఈ విధంగా మాట్లాడారు. అఖిల పక్ష సమావేశంలో పాల్గొనమని అన్ని పార్టీల సభ్యులను అడగడం వెనుక కారణం ఏంటంటే.. శ్రీలంక మన పొరుగు దేశం కావడం వల్ల సహజంగానే ఆ దేశ ఆర్థిక సంక్షోభం పర్యావసానాలపై మనలో ఆందోళన కలుగుతుంది. శ్రీలంకకు పట్టిన గతే మన దేశానికి కూడా పట్టనుంది. తీవ్రమైన విదేశీ మారకద్రవ్యం కొరత కారణంగా ఆహారం, పెట్రోల్, మెడిసిన్ వంటి అనేక నిత్యవసర వస్తువులు దిగుమతి చేసుకోలేని పరిస్థితికి దిగజారింది. అనాలోచిత ఆర్థిక నిర్ణయాల వల్ల అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో శ్రీలంక తాత్కాలిక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే అక్కడ మరోమారు ఎమర్జెన్సీ ప్రకటించాడు. ఇక అధ్యక్షుడైన గోటబయ రాజపక్స దేశం విడిచి సింగపూర్ పారిపోయిన తర్వాత ఈ మెయిల్ ద్వారా రాజీనామా సమర్పించాడు. శ్రీలంక పరిస్తితులను చూసి మనం కూడా అప్రమత్తంకావాలని జైశంకర్ హెచ్చిరించారు.శ్రీలంక పరిస్థితులతోపాటు దేశంలోని ఆంధ్రప్రదేశ్‌తో సహా 10 రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులపై కేంద్ర ఆర్థికశాఖ అధికారులు ప్రత్యేక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

సిద్ధవటం కడప నగరానికి చెందిన తేజస్విని చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మండలంలోని మాధవరం -1 గ్రామపంచాయతీ లోని వెంకటేశ్వరపురం ఎంపియుపి ప్రాథమిక పాఠశాలలోని 1నుండి 5వతరగతి వరకు,చదువుతున్న130.మంది విద్యార్థిని విద్యార్థులకు ఆసంస్థ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి,వైస్ చైర్మన్ నాగ సుబ్బారెడ్డి చేతులమీదుగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.అదేవిధంగా ఇంటర్ చదువుతున్న ముగ్గురు పేద విద్యార్థునులకు తేజస్విని చేతులమీదుగా ఒక్కొక్కరికి రెండు వేల రూపాయల నగదు,నోటు పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ మాట్లాడుతూ,విద్యార్థుల శ్రేయస్సు కోసం శ్రమించే ఉపాధ్యాయులు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించి ఆదర్శ విద్యార్థులుగా తయారు కావాలన్నారు.విద్యార్థులు ఉన్నత విద్య కోసం బాగా చదవాలన్నారు.పేదమధ్యతరగతి విద్యార్థులకు ప్రతి ఏడాది చేయూత'నఅందిస్తామన్నారు.హెడ్మాస్టర్సుధాకర్మాట్లాడుతూ,ఇలాంటి గొప్ప కార్యక్ర`మాన్ని తలపెట్టిన తేజస్విని చారిటబుల్ ట్రస్ట్ వారు గత కొన్ని ఏళ్లుగా ఇలాంటివెన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్న చారిటబుల్ ట్రస్టు సభ్యులందరికీ ఆయనకృతజ్ఞతలుతెలియజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జానపాటి సుబ్బరాయుడు,మన ఊరి కోసం సేవా సంస్థ చైర్మన్ అవ్వారురవిశంకర్,ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## కలుషిత ఆహారంతో బాలికలకు అస్వస్థత

ప్రభుత్వ ఆసుపత్రిలో 8 మంది బాలికల చేరిక

-వైద్యం అందించిన వైద్యులు

-బాలికలంతా ఆరోగ్యంగా ఉన్నట్లు వెల్లడి

కమలాపూర్ కమలాపూర్ మండల కేంద్ర శివారులోని ఎం జె పి బాలికల ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఉదయం కలుషిత ఆహారం తీసుకోవడం వలన 8 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరోచనాలు కలగడంతో అట్టి బాలికలను పాఠశాల సిబ్బంది వెంటనే స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు వైద్యులు బాలికలను పరీక్షించి తక్షణమే చికిత్సను అందించారు. విద్యార్థినిలకు ఎలాంటి ఆరోగ్యపరమైన ఇబ్బందులు లేవని ఎలాంటి ప్రమాదం లేదని వైద్యురాలు సంయుక్త తెలిపారు. వర్షాకాలంలో దృష్టిలో పెట్టుకొని పాఠశాల లో పరిశుభ్రతతో పాటు విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యతలు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం సీజన్ మొదలైన సందర్భంగా అధికారులు ఫుడ్ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని కలుషిత ఆహారం వలన విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్న అధికారులు స్పందించి కమలాపూర్ లో తరచుగా జరుగుతున్న ఈ సంఘటనలో మరోసారి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పలు డిమాండ్ చేస్తున్నారు. గతంలో విద్యార్థి సంఘ నాయకులు పాఠశాలను సందర్శించి నకిలీ ఫుడ్ పై నాణ్యతలేని ఫుడ్ పై వివిధ రకాలుగా ఆరోపణలు చేసి ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ ఈ పాఠశాలలో ఫుడ్ విషయంలో ఎలాంటి మార్పు రాకపోవడం శోచనీయం.

## ఖలీల్ నగర్ లో గడప గడపకు మన ప్రభుత్వం

కడప నగరంలోని 34వ డివిజన్ బళ్లారి రోడ్డు ఖలీల్ నగర్ లో 34వ డివిజన్ ఇంచార్జి అలీ అక్బర్ ఆధ్వర్యంలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా మైనార్టీ సంక్షేమ శాఖామాత్యులు అంజాద్ బాషా కడప నగర మేయర్ ,వైస్సార్సీపీ వైస్సార్ జిల్లా అధ్యక్షులు కె.సురేష్ బాబు రాష్ట్ర యువ నాయకులు అహ్మద్ భాషా రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ లు పాల్గొన్నారు వైస్సార్సీపీ రాష్ట్ర జిల్లా నగర నాయకులు,జిల్లానగర అనుబంధ విభాగ అధ్యక్షులు, కార్పొరేటర్లు,డివిజన్ ఇంచార్జి లు మాజీ కార్పొరేటర్లు కో ఆప్షన్ మెంబెర్స్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు డైరెక్టర్ లు సుభాన్ భాష డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి కో ఆప్షన్ మెంబెర్ పత్తి రాజేశ్వరి-టిపి వెంకట సుబ్బమ్మ-చెన్నయ్య-సుబ్బారెడ్డి-సుదర్శన్ రెడ్డి ఆర్ వీ రమణ,నాగేంద్ర, కిరణ్,రామ లక్ష్మణరెడ్డి,వీరారెడ్డి,సుబ్బారాయుడు ,త్యాగరాజు,షఫీ,శంషీర్, బాలస్వామి రెడ్డి,చల్లా రాజశేఖర్ రెడ్డి ప్రసాద్ బంగారు నాగయ్య రాజశేఖర్ రెడ్డి ,రామకృష్ణ,బండి బాబు,కృష్ణ వేణి,ఉమా మహేశ్వరి విజయకుమారి,సుబ్బమ్మ,నారాయణమ్మ,చైత్రల్యా, జహారాభాను,లక్ష్మి,రాజగోపాల్ రెడ్డి ,అహ్మద్ భాషా-గోపాలకృష్ణ , మనోజ్,లక్ష్మి నారాయణ,మునిశేఖర్రెడ్డిచక్రి,అధికారులు-సచివాలయ సెక్రెటరీ లు ,వాలంటీర్లు స్థానిక ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అమానుషం..ఎంత పని చేసింది.. ఆ కసాయి తల్లి

అరకు క్షణ కాలం పాటు చేసే పాపం వల్ల నవమాసాలు మోసి బిడ్డను కానీ తమకేవీూ సంబంధం లేనట్లుగా చాలా మంది తల్లులు వ్యవహరిస్తున్నారు. ఆడపిల్లలయితే కనడం వరకే వరకే బాధ్యత తీసుకొని ఆపై ఏ చెత్తబుట్టలోనో ఏ ముళ్ల కంపాలోనో వదిలి వెళ్ళిపోతున్నారు. ఏమాత్రం దయ జాలి లేకుండా వ్యవహరిస్తున్నారు కొందరు కసాయి తల్లులు.అనంతగిరి మండలంలోని కోనాపురం గ్రామ సమీపంలోని తుప్పల్లో బుధవారం ఓ పసికందును ప్రసవించి విడిచిపెట్టి వెళ్లిపోయింది ఆ కసాయి తల్లి.ఈ హృదయ విదారకమైనా దృశ్యం చాలా మందిని కదిలించింది. దీంతో అక్కడికి గ్రామస్తులు చేరుకొని పసికందును వైద్య సిబ్బంది సహాయంతో అనంతగిరి ఆస్పత్రికి తరలించారు.

## నగరంలో పలు చోట్ల తనిఖీ చేసిన కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్

కడప నగరపాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ అసిస్టెంట్ ఇంజనీర్ అంజలి కుమార్ తో కలిసి స్ట్రీట్ లైట్స్ బిల్డప్ సర్కిల్, ఆలంకనపల్లి సర్కిల్, వినాయక నగర్ సర్కిల్, మాసిమా బాబు సర్కిల్ , రామకృష్ణ కాలేజీ, సంజన సర్కిల్ నందు తనిఖీ చేశారు.కడప నగరం నందు ఎక్కడ కూడా వీధి దీపాలు నందు ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత ఇంజనీరింగ్ విభాగం వారికి ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.వీధిదీపాలనందు మరమ్మత్తులు విషయంలో జాప్యం ఉండరాదని తెలిపారు.

# మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ కి ఘన సన్మానం





డోన్ జూలై 20 -: నంద్యాల జిల్లా డోన్ పట్టణం లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ కి ఘన సన్మానం చేశారు. బదిలీపై హిందూ పురానికి వెళ్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ ని స్థానిక ఆర్టీవో కార్యాలయం నందు బుధవారం సిఐటియు,అనుబంధ సంఘాలు లారీ,ఆటో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా శివశంకర్ స్థానంలో పదవీ బాధ్యతలు చేపట్టిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ కి ఘనంగా స్వాగతం పలుకుతూ పూలమాలలతో సత్కరించారు.ప్రముఖ న్యాయవాది నాగభూషణం రెడ్డి,సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం, మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,ఉపాధ్యక్షులు ఏ.వి. భాస్కర్ రెడ్డి,బి.లక్ష్మన్న, సిఐటియు మండల అధ్యక్షులు బి.నాగమద్దయ్య తదితరులు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ శంకర్ వాహనదారులకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన ఎల్లప్పుడూ వాహనదారులకు అందుబాటులో ఉంటూ అంకితభావంతో పనిచేశారన్నారు.ఆయనఎప్పటికప్పుడు రోడ్డు భద్రతా కార్యక్రమాలు నిర్వహిస్తూ వాహన డ్రైవర్లను చైతన్యపరచుతూ ప్రమాదాల నివారణకు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఆయన ఎక్కడ ఉన్నా వాహనదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లారీ,ఆటో యూనియన్ నాయకులు కిట్టు, తిమ్మయ్య,జబ్బార్, శ్రీనివాసులు,మహేష్,మద్దయ్య,రాంబాబు,శ్రీను,రంగడు,తిమ్మయ్య,వెంకటేశ్వర రెడ్డి, సూరన్న,బాలు,నాగేశ్వరరావు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 5 లక్షల విలువ చేసే మద్యాన్ని పట్టుకున్న సెబ్ అధికారులు

కర్నూలు జూలై 20 -: కర్నూలు నగరంలోని ఎస్ ఈ బి పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సెబ్ అడిషనల్ ఎస్పీ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ కర్నూలు పంచలింగా అంతర్రాష్ట్ర చెక్ పోస్టు వద్ద అక్రమంగా తరలిస్తున్న 5 లక్షల విలువ చేస్తే మద్యాన్ని సెబ్ అధికారులు పట్టుకున్నారు. కర్ణాటక నుండి రెండు కార్లలో 94 కార్టూన్లలో మద్యం తరలిస్తుండగా వాహన తనిఖీల్లో బయట పడింది. రెండు కార్ల డ్రైవర్లు అక్కడి నుండి పరారయ్యారు. మద్యం తరలించేవారు కర్నూలు సమీపంలోని ఉల్చాలకు చెందిన బోయ నాయుడు, భీమేష్ లుగా గుర్తించారు. బోయ నాయుడు గతంలో 5 సార్లు అక్రమ మద్యం తరలిస్తూ పట్టుపడా&ఢదని సెబ్ అడిషనల్ ఎస్పీ ప్రసాద్ తెలిపారు. మద్యాన్ని, రెండు కారులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.

## దళిత వర్గాల సమస్యలపై విస్తృత పోరాటం సాగిస్తాం,దళిత శక్తి ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు,



కర్నూలు జూలై 20, దళిత వర్గాల సమస్యలపై విస్తృత పోరాటం సాగిస్తామని దళిత శక్తి ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు దరూర్ నారేష్ అన్నారు. బుధవారం వెంకటరమణ కాలనీ దళిత శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు దరూర్ నరేష్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ,జిల్లా అధ్యక్షులు బాబు,సౌత్ జోన్ ఇంచార్జ్,ఏపీ కోశాధికారి ఆర్.రమాదేవి,నేషనల్ ఉమెన్ వింగ్ జాయింట్ సెక్రెటరీ జి.మంజుల వాణి,సౌత్ జోన్ ఇంచార్జి కె. ఉమా మహేష్, జిల్లా మైనారిటీ వింగ్ ప్రెసిడెంట్ హసీనా,రాయలసీమ ఉపాధ్యక్షులు ఎ.రవి కుమార్,రాయలసీమ అధ్యక్షులు పి.నాగేంద్ర, రాష్ట్ర అధ్యక్షులు తలారి కృష్ణమ నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులు, బడుగు, బలహీన వర్గాలను పాలకులు ఓటు బ్యాంక్ లా వాడుకుంటున్నారని అన్నారు.వారికీ న్యాయంగా అందాల్సిన సంక్షేమ పథకాలను దోపిడీ చేస్తూ మోసం చేస్తున్నారని చెప్పారు.మోసానికి గురవుతున్న దళితులు,బడుగు, బలహీన వర్గాలను దళిత శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైతన్యం చేసి పోరాటాలు సాగిస్తామని పేర్కొన్నారు. వారికోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# జోరుగా తెలంగాణ మద్యం విక్రయాలు

బోట్ల ద్వారా మళ్లీ మొదలైన తెలంగాణ మద్యం రవాణా

మొబైల్ సిస్టం బెల్టు షాపుల ద్వారా అమ్మకాలు



నందికొట్కూరు (జూలై:21) మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రైవేట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు జరగకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన షాపులోనే మద్యం విక్రయాలను కొనసాగిస్తున్నారు. గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. బెల్టు షాపులు కూడా గ్రామాల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. శ్రీశైలం బ్యాక్ వాటర్ పరివాహక ప్రాంతాలైన గ్రామాలలో మళ్లీ తెలంగాణ మద్యం రవాణా అవుతున్నట్లు గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్న తెలుస్తుంది. తెలంగాణ మద్యం పై మందుబాబులు ఎక్కువగా మక్కువ చూపిస్తుండడంతో తెలంగాణ అక్రమ మద్యం అమ్మకాలు సాగుతున్నాట్లూ తెలుస్తోంది. ఒక్కొక్క గ్రామంలో కనీసం ఒకటి నుండి రెండు. మరి కొన్ని గ్రామాలలో ఐదు ఆరు బెల్టు షాపులు తెలంగాణ మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నట్లు ఇనికిడి మల్యాల. శాతనకోట. బిజినేమల. నాగుటూరు. కొణిదేల. నెహ్రూనగర్. సంకిరేణి పల్లె. లక్ష్మాపురం.పగిద్యాల. గ్రామాల్లో తెలంగాణ మద్యం అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. మందు బాబుల ఆగడాలు ఎక్కువయ్యాయని రాత్రి పగలు తేడా లేకుండా గ్రామ ఊరి బయట చెట్ల క్రింద బార్లల కనిపిస్తున్నాయి.. ఎక్కడ చూసినా కొల్లలకొద్ది తెలంగాణ మద్యం ఉత్త బాటిల్లు కనిపిస్తాయి కానీ వేరే బ్రాండ్ కనిపించడం లేదు. కొణిదేల నాగటూరు. పగిద్యాల. నెహ్రూ నగర్. గ్రామాలలో ఆప్కారి శాఖ అధికారుల కళ్ళుగప్పి చాపకింద నీరులా నాటు సారా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నాగటూరు గ్రామంలో మాత్రం అక్రమ నాటు సారా అమ్మకం మూడు పువ్వులు నాలుగు కాయలుగా కొనసాగుతుందని గ్రామ మహిళలు చీదరించుకుంటున్నారు. అంత సోషల్ మీడియా మహిమ అయినందున అధికారుల బూట్ల చప్పుడు వినిపిస్తే చాలు పరార్ అవుతున్నారు. వీరి అక్రమ అమ్మకాల గురించి గ్రామ ప్రజలు ఎవరైనా అధికారులకు సమాచారం ఇస్తే వ్యాపారస్తులు దాడులు చేసి గొడవలకు దిగుతున్నట్లు తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మద్యం రేట్లు తగ్గించినప్పటికీ కూడా అక్రమ మార్గాన అక్రమ తెలంగాణ మద్యం గ్రామాల్లో దొరుకుతుంది కాబట్టి మద్యం తాగే మందు బాబులకు వేల పాల లేకుండా హద్దు ఆచారం మీరీ ఎప్పుడంటే అప్పుడు మందు తాగి రోడ్లపై చిందులేస్తున్నారు. కొన్నిచోట్ల మద్యం తాగి గొడవలు పడీ స్టేషన్ వరకు చేరిన పంచాయతీలు చాలానే ఉన్నాయి. గత ఐదు మాసాల నుండి తెలంగాణ మద్యం విక్రయాలు గణనీయంగా తగ్గి ఉండెను.. మళ్లీ శ్రీశైలం బ్యాక్ వాటర్ నీళ్ల గ్రామాల దగ్గరికి రావడంతో మద్యం విక్రయాలు పుంజుకున్నాయని మందుబాబులు తగడాలు ఎక్కువయ్యాయని గ్రామాలలోని గృహిణులు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసు. ఆప్కారి శాఖ అధికారులు ఎక్కడపడితే అక్కడ పట్టుకుని అరెస్టులు చేసిన జైలుకు పంపించిన కూడా వారిలో మార్పు రావడంలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెహ్రూ నగర్. నాగటూరు. కొణిదెల. బిజినవేమల. ఇలా ఇంకా కొన్ని గ్రామాలలో తాగుబోతులకు స్కూళ్లు. దేవాలయాలు. తేడా లేకుండా అక్కడే తాగిన కాళీ బాటిళ్లు అక్కడే వదిలేసి వెళితే విద్యార్థులు. పూజారులు తీసి పారేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి తెలంగాణ మద్యాన్ని అరికట్టి గ్రామాలలో బెల్టు షాపులు లేకుండా చేసి శాంతి భద్రతలకు విఘాతకం కలగకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివిధ గ్రామాలలోని ప్రజలు. ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు

# ఇద్దరిలో తగ్గేది ఎవరు.. నెగ్గేది ఎవరు?



ప్రతీసారి క్రేజీ స్టార్ల సినిమాలు బాక్సాఫీస్ వద్ద పోటీపడుతుండటం కామన్. అయితే చాలా వరకు సినిమాలు అనివార్యం అయితే తప్ప పోటీ పడవు. చాలా వరకు పోటీని అవాయిడ్ చేస్తుంటాయి కూడా. ఇక స్టార్ హీరో సినిమా విడుదలైతే మరో స్టార్ సినిమా కనీసం రెండు వారాల తరువాతే థియేటర్లలోకి రావాలన్నది టాలీవుడ్ నిర్మాతలు చాలా రోజులుగా పాటిస్తున్నారు. అయితే రెండు సినిమాల విషయంలో మాత్రం పోటీ అనివార్యంగా కనిపిస్తోంది.వివరాల్లోకి వెళితే.. నందమూరి కల్యాణ్ రామ్ నటించిన సోషియో ఫాంటసీ 'బింబిసార'. చారిత్రక నేపథ్య కథని నేటి కాలమాన పరిస్థితులకు లింకప్ చేస్తూ ఫాంటసీ థ్రిల్లర్ గా ఈ మూవీని రూపొందించారు. నందమూరి కల్యాణ్ రామ్ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా ఈ మూవీని నిర్మించారు. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్ పై కె. హరికృష్ణ నిర్మించిన ఈ మూవీ ద్వారా మల్లిడి వశిష్ట్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.ఇటీవల విడుదలైన ట్రైలర్ తో సినిమాపై మంచి బజ్ క్రియేట్ అయింది. టైమ్ ట్రావెల్ మూవీగా అత్యంత భారీ స్థాయిలో రూపొందిన ఈ సినిమాని ఆగస్టు 5న విడుదల చేయబోతున్నారు. కేథరిన్ సంయుక్త మీనన్ వారినా హుస్సేన్ హీరోయిన్ లుగా నటిస్తున్నారు. కల్యాణ్ రామ్ ఈ మూవీపై భారీ హోప్స్ పెట్టుకున్నాడట. దర్శకుడు వశిష్ట్ కి కూడా ఇది కీలకమే కావడంతో ఏ విషయంలోనూ రాజీపడటం లేదు. ఇప్పటికే చిత్ర బృందం ప్రమోషన్స్ ని ప్రారంభించేసింది.ఇదిలా వుంటే ఈ మూవీ సమయంలోనే నిఖిల్ 'కార్తికేయ 2' కూడా థియేటర్లలోకి రావడానికి రెడీ అవుతోంది. ముందు ఈ మూవీని జూలై 22న విడుదల చేయాలని ప్లాన్ చేసుకున్నారు. అయితే అదే సమయంలో దిల్ రాజు 'థాంక్యూ' మూవీ రిలీజ్ వుండటంతో ఆయన రిక్వెస్ట్ కారణంగా 'కార్తికేయ 2' రిలీజ్ డేట్ ని ఆగస్టు కు మార్చేశారు. మంగళవారం రిలీజ్ డేట్ ని ప్రకటించబోతున్నారు. నిఖిల్ కెరీర్ లోనే భారీ స్థాయిలో రూపొందిన సినిమా ది.చందూ మొండేటి రూపొందించిన ఈ మూవీని 2014లో వచ్చిన 'కార్తికేయ'కు సీక్వెల్ గా చేస్తున్నారు. ఈ ఇద్దరిలో ఒకరు పోటీ పుంచి తప్పుకుని మరో రిలీజ్ డేట్ ని చూసుకుంటే మంచిదని మెజారిటీ ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. కానీ అది కుదిరేలా కనిపించడం లేదు. కారణం జూలై 29 నుంచి ఆగస్టు 12 వరకు వరుసగా భారీ క్రేజీ సినిమాలు థియేటర్లలోకి రాబోతున్నాయి.జూలై 29న మాస్ మహారాజా రవితేజ 'రామారావు ఆన్ డ్యూటీ' ఆగస్టు 11న 'లాల్ సింగ్ చద్దా' 12న విక్రమ్ 'కోబ్రా'తో పాటు నితిన్ నటించిన 'మాచర్ల నియోజక వర్గం' వంటి చిత్రాలు రిలీజ్ కాబోతున్నాయి. 'కార్తికేయ 2' పోటీ నుంచి తప్పుకుంటే ఈ సినిమాలతో పోటీపడాలి. లేదంటే 'బింబిసార'తోనే పోటికి దిగాలి. ఈ రేసులో ఎవరు వెనక్కి తగ్గబోతున్నారు? .. ఎవరు నెగ్గబోతున్నారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# 'ఆచార్య' సీడెడ్ ఇష్యూ తీరినట్టేనా?




మెగాస్టార్ చిరంజీవి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ల తొలి కలయికలో స్టార్ డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కించిన 'ఆచార్య' గత కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తూ వస్తోంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా నిలవడంతో డిస్ట్రిబ్యూటర్లు భారీ స్థాయిలో నష్టాలని చవిచూశారు. ఈ నష్టాలని తిరిగి చెల్లించాలని గత కొన్ని రోజులుగా హీరోలు చిరంజీవి రామ్ చరణ్ లతో పాటు దర్శకుడు కొరటాల శివలకు విజ్ఞప్తి చేస్తున్నారు.చిరు చరణ్ కలిసి 24 కోట్ల వరకు తిరిగి చెల్లించారని వార్తలు వినిపిస్తున్నా ఇప్పటి వరకు ఇంకొన్ని ఏరియాలకు సంబంధించిన డిస్ట్రిబ్యూటర్లకు నష్టాలని తిరిగి చెల్లించలేదని చిత్ర బృందాన్ని నిలదీస్తున్నారు. గత వారం సీడెడ్ కు చెందిన డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబిటర్లు దర్శకుడు కొరటాల శివ కార్యాలయానికి వెళ్లి నష్టాలపై నిదీశారట. అంతే కాకుండా తమకు ఏర్పడిన నష్టాలని తిరిగి చెల్లించాల్సిందే అంటూ కొరటాలని డిమాండ్ చేశారట.ఇప్పటికే కొన్ని ఏరియాలకు సంబంధించిన డిస్ట్రిబ్యూటర్లకు కొరటాల తో పాటు చిత్ర బృందం కొంత మేర డబ్బులు తిరిగి చెల్లించడంతో కొంత వరకు సమస్య పరిష్కారం అయిందని తెలిసింది. 'ఆచార్య'కు సీడెడ్ ఏరియాలో భారీగా నష్టాలు వచ్చాయట.అయితే దీని సెటిల్ మెంట్ ని 4.75 కోట్లకు సెటిల్ చేశారట. ఈ మొత్తాన్ని నెల రోజుల్లో తిరిగి ఇస్తానని దర్శకుడు కొరటాల శివ కీలక డాక్యుమెంట్లని సిద్ధం చేయించి హామీ ఇచ్చారట. దీంతో సీడెడ్ డిస్ట్రిబ్యూటర్లు శాంతించి తిరిగి వెళ్లినట్టుగా తెలుస్తోంది. అంతే కాకుండా ఆచార్య నష్టాలని తీర్చడానికి మెగాస్టార్ చిరంజీవి రామ్ చరణ్ కొంత మొత్తాన్ని తిరిగి ఇచ్చేశారు. అయితే దీనికి అయ్యే జీఎస్టీని దాదాపు 10 కోట్లని తాను భరిస్తానని నిర్మాత నిరంజన్ రెడ్డి హామీ ఇచ్చారట. సినిమా రిలీజ్ సమయంలో డిస్ట్రిబ్యూషన్ బాధ్యతల్ని కొరటాల శివ తీసుకున్నారట. ఆ నష్టాలని తానే తీర్చనున్నారని అందు లో భాగంగానే సీడెడ్ డిస్ట్రిబ్యూటర్లకు హామీ ఇచ్చాడని చెబుతున్నారు.ఇదిలా వుంటే కొరటాల శివ తన తదుపరి సినిమాగా ఎన్టీఆర్ 30వ ప్రాజెక్ట్ ని చేయబోతున్న విషయం తెలిసిందే. 'ఆచార్య' ఇష్యూ కారణంగా ఫైనల్ స్క్రిప్ట్ ని పూర్తి చేయలేకపోయాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వర్క్ జరుగుతోంది. ఫైనల్ స్క్రిప్ట్ ని లాక్ చేయాలని ఎన్టీఆర్ కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారట. స్క్రిప్ట్ ఫైనల్ అయితే రెగ్యులర్ షూటింగ్ ని ఆగస్టు లేదా సెప్టెంబర్ నుంచి ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారట.

# సూర్య కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు!

టాలీవుడ్ పై వరుసగా కోలీవుడ్ హీరోలు మనసు పారేసుకుంటున్నారు. ఇప్పటికే ముగ్గురు హీరోలు తెలుగులో సినిమాలు చేస్తున్నారు. తాజాగా ఈ జాబితాలో మరో క్రేజీ హీరో చేరబోతున్నాడు. తమిళ హీరో ధనుష్ తెలుగుతో 'సార్' పేరుతో తొలి స్ట్రెయిట్ మూవీని చేస్తున్న విషయం తెలిసిందే. యంగ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి ఈ మూవీని రూపొందిస్తుండగా సితార ఎంటర్ టైన్ మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్ లపై సూర్యదేవర నాగవంశీ సాయి



సౌజన్య సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు.తెలుగు తమిళ భాషల్లో బైలింగ్వల్ మూవీగా ఇది రూపొందుతోంది. ఇదే హీరో తరహాలో శివ కార్తికుయన్ 'ప్రిన్స్ 'తో రంగంలోకి దిగుతున్నాడు. 'జతారత్నాలు' ఫేమ్ అనుదీప్ కె.వి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక వీరి తరహాలోనే స్టార్ హీరో విజయ్ కూడా బైలింగ్వల్ మూవీగా 'వారసుడు'ప్రాజెక్ట్ ని చేస్తున్న విషయం తెలిసిందే. వంశీ పైడిపల్లి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తోంది.స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఇదిలా వుంటే మరో తమిళ స్టార్ హీరో తెలుగులో సినిమా చేయడానికి తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడని తెలిసింది. మరెవరో కాదు సూర్య. గత కొన్నేళ్లుగా అనువాద చిత్రాలతో హీరో సూర్య తెలుగు ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు. ఇక్కడ మంచి మార్కెట్ ని కూడా క్రియేట్ చేసుకున్నారు. అయితే గత కొంత కాలంగా స్ట్రెయిట్ తెలుగు సినిమా కోసం ఎదురుచూస్తూ వస్తున్నారు. బోయపాటి శ్రీను డైరెక్షన్ లో సూర్య నటిస్తారని దిల్ రాజు ఈ మూవీని నిర్మిస్తారని వార్తలు వినిపించాయి.అయితే అది అనివార్య కారణాల వల్ల చర్చల దశలోనే ఆగిపోయింది. అప్పటి నుంచి మంచి కథ పాత్ర కుదిరితే ఖచ్చితంగా తెలుగులో సినిమా చేస్తానని పలు సందర్భాల్లో చెప్పుకుంటూ వచ్చిన సూర్య ఎట్టకేలకు తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది.ఈ మూవీని టాలీవుడ్ క్రేజీ ప్రొడక్షన్ కంపెనీ యువీ క్రియేషన్స్ నిర్మించనుందట. తెలుగులో 'శౌర్యం' చిత్రంతో దర్శకుడిగా మారి తమిళంలో హీరో అజిత్ తో 'వీరుమ్' నుంచి 'విశ్వాసం' వరకు నాలుగు సినిమాలని తెరకెక్కించి దర్శకుడిగా మంచి గుర్తింపుని సొంతం చేసుకున్న సిరుతై శివ ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నాడట.త్వరలోనే ఈ ప్రాజెక్ట్ కు సంబంధించిన అధికారిక ప్రకటన రానుందని తెలిసింది. ప్రస్తుతం హీరో సూర్య క్రేజీ డైరెక్టర్ బాల దర్శకత్వంలో 'వనాంగాన్' మూవీలో నటిస్తున్నారు. 'అచలుడు' పేరుతో ఈ మూవీని తెలుగులోనూ విడుదల చేయనున్న విషయం తెలిసిందే.

# వాళ్లంతా లేరు కాబట్టి మా పని ఈజీ.. మేమేంటో చూపిస్తాం: విండీస్ కెప్టెన్




కీరన్ పొలార్డ్ రిటైర్మెంట్ నేపథ్యంలో ఈ ఏడాది మేలో వెస్టిండీస్ పరిమిత ఓవర్ల కెప్టెన్గా నియమితుడయ్యాడు వికెట్ కీపర్ బ్యాటర్ నికోలస్ పూరన్. నెదర్లాండ్స్ పర్యటనలో భాగంగా తొలిసారిగా విండీస్ సారథిగా పగ్గాలు చేపట్టాడు. ఇందులో భాగంగా.. మూడు మ్యాచ్ల వన్డే సిరీస్లో ఆతిథ్య జట్టును 3-0తో విండీస్ వైట్వాష్ చేసింది. దీంతో విజయంతో కెప్టెన్గా తన ప్రయాణాన్ని ఆరంభించాడు. అయితే, ఆ సంతోషం కొన్నిరోజుల్లోనే ఆవిరైపోయింది.నెదర్లాండ్స్ టూర్ తర్వాత పాకిస్తాన్కు వెళ్లిన నికోలస్ బృందానికి చేదు అనుభవం ఎదురైంది. వెస్టిండీస్తో వన్డే సిరీస్ను పాకిస్తాన్ 3-0తో క్లీన్స్వీప్ చేసింది. ఇక స్వదేశంలో బంగ్లాదేశ్తో టీ20 సిరీస్ గెలిచినా.. వన్డే సిరీస్లో మాత్రం ఇదే తరహాలో 3-0తేడాతో పర్యాటక జట్టు చేతిలో వైట్వాష్కు గురైంది. ఈ క్రమంలో టీమిండియాతో స్వదేశంలో వన్డే సిరీస్ ఆడేందుకు సిద్ధమవుతోంది.ఇప్పటికే ఇంగ్లండ్ టూర్లో టీ20, వన్డే సిరీస్లు గెలిచి జోష్లో ఉన్న పటిష్టమైన భారత జట్టుతో తలపడనుంది. ఇందుకోసం శిఖర్ ధావన్ నేతృత్వంలోని వన్డే జట్టు విండీస్కు చేరుకుంది కూడా! ఈ నేపథ్యంలో నికోలస్ పూరన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, జస్ప్రీత్ బుమ్రా సహా కొంత మంది కీలక ఆటగాళ్లు విశ్రాంతి తీసుకున్న నేపథ్యంలో వన్డేల్లో తమ పని కాస్త సులువవుతుందని పేర్కొన్నాడు.అయితే, టీమిండియాలో మ్యాచ్ విన్నర్లకు కొదువలేదని, వాళ్లను ఎదుర్కొనేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలిపాడు. ఈ మేరకు అతడు టైమ్స్ ఆఫ్ ఇండియాతో మాట్లాడాడు. "వాళ్లలో(భారత జట్టు) ఎంతో మంది అద్భుత ఆటగాళ్లు ఉన్నారు. ఒంటిచేత్తో మ్యాచ్ను మలుపు తిప్పగల మ్యాచ్ విన్నర్లు ఉన్నారు. బంతితోనూ... బ్యాట్తోనూ రాణించగలరు.మేము చేదు అనుభవాల నుంచి కోలుకుని.. వాళ్లకు సవాలు విసరగలం. ట్రినిడాడ్, ఫ్లోరిడాలో సత్తా చాటుతాం. క్రికెట్ ప్రపంచానికి మేమేంటో చూపిస్తాం. జట్టుగా ఇది మాకొక మంచి అవకాశం. వన్డే క్రికెట్లో లోపాలు సరిదిద్దుకుని.. ముందుకు సాగుతాం. మా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి గట్టి పోటీ ఇచ్చేందుకు ఎంతో ఆతురతగా ఎదురుచూస్తున్నాం" అని విండీస్ కెప్టెన్ నికోలస్ పూరన్ చెప్పుకొచ్చాడు.కాగా వెస్టిండీస్ పర్యటనలో భారత జట్టు మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్లు ఆడనుంది. వన్డేలకు శిఖర్ ధావన్ సారథిగా వ్యవహరించనుండగా.. టీ20 సిరీస్కు రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ జట్టుతో చేరనున్నాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190